జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

https://prajapalana.com/epaper.php



MAM (మెంబర్‌షిప్ అడ్వకేట్స్ మీడియా)
సహకారంతో బహుజన
రాజ్యాధికారం సాధిద్దాం
శివ భాగ్య రావు బహుజన IRS-VRS
నేషనల్ కన్వీనర్
పూలే అంబేడ్కర్ రాజ్యాధికార సమితి



సంపుటి 15 సంచిక 185 విశాఖపట్నం | సోమవారం 06 మార్చి 2023 | 8 పేజీలు | వెల : 5.00


### ఎంవోయుల అమలుకు...

# మానిటరింగ్ కమిటీ

## గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్ ముగింపులో ముఖ్యమంత్రి జగన్



గ్రేటర్ విశాఖ బ్యూరో : రాష్ట్ర ప్రభుత్వానికి, పారిశ్రామికవేత్తలకు మధ్య కుదిరిన ఎంఇఒల అమలుకు మానిటరింగ్ కమిటీని ఏర్పాటు చేస్తున్నట్లు ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్‌రెడ్డి ప్రకటించారు. ఈ కమిటీలో ఎపి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, ముఖ్యమంత్రి కార్యాలయం అధికారులు, పరిశ్రమల శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ సభ్యులుగా ఉంటారని తెలిపారు. ఎంఒయుల అమలుపై ఈ కమిటీ ప్రతి వారం చెక్ చేస్తుందని, వ్యాపారాల్లో ఉండే క్లిష్టతలపై స్పష్టత వచ్చే వరకూ పెట్టుబడిదారులకు సాయపడుతుందని ప్రకటించారు. గతంలో మాదిరిగా ఎంఒయులపై సంతకాలు చేసి వదిలేసే ప్రభుత్వం తమది కాదని, అమలు చేసే వరకూ వెళతామని తెలిపారు. విశాఖలోని ఆంధ్రా యూనివర్సిటీ ఇంజినీరింగ్ కాలేజీ గ్రౌండ్స్‌లో రెండు రోజులపాటు జరిగిన గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్-2023 శనివారంతో ముగిసింది. ఈ సందర్భంగా జరిగిన సభలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ పెట్టుబడులకు ఆంధ్రప్రదేశ్ గమ్యస్థానం కాబోతుందన్నారు. గ్లోబల్ ఇన్వెస్టర్ల సమ్మిట్ విజయవంతమైనట్టు ప్రకటించారు. రెండు రోజుల్లో మొత్తం 15 సెషన్లు నడిచాయని, వందమంది వక్తలు 20 రంగాలపై ప్రసంగించారని తెలిపారు. రూ.13,05,663 కోట్ల పెట్టుబడులతో 352 ఎంఒయులు జరిగాయని, వీటిద్వారా 6,03,223 మందికి ఉపాధి కలుగనుందని వెల్లడించారు. ఎనర్జీ రంగంలోనే రూ.8.84 లక్షల కోట్ల పెట్టుబడులకు సంబంధించిన 40 అవగాహనా (మిగతా 7లో..)

### బహుజనులకే మా ఓటు..

# పార్స్ నినాదం

### బిసి ముఖ్యమంత్రి కావాల్సిందే..
### త్వరలో బహుజనుల రాజ్యాధికారం కోసం పార్టీ ఏర్పాటు...
### డాక్టర్ కటికల శివభాగ్యరావు వెల్లడి



విశాఖపట్నం, ప్రజాపాలన ప్రతినిధి: ఆంధ్ర రాష్ట్రంలో బీసీ ముఖ్యమంత్రి కావాలనేది పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి ప్రధాన అజెండా అని జాతీయ కన్వీనర్ డాక్టర్ కటికల సౌభాగ్యారం స్పష్టం చేశారు. విశాఖ నగరంలోని ఎంవీపీ కాలనీ సెక్టర్ 11 లో ముఖ్య నాయకుల కోసం పార్స్ కార్యాలయాన్ని ఏర్పాటు చేసిన సందర్భంగా ఆయన విశాఖలో పర్యటించారు. ఈ సందర్భంగా విశాఖలో పార్స్ 8వ కార్యాలయ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. బీసీ నాయకులు తుమ్మిడి రామ్ కుమార్ చేతుల మీదుగా కార్యాలయం ప్రారంభోత్సవం జరిగింది. ఐఆర్ఎస్ విఆర్ఎస్ తీసుకున్న వడ్డాది అప్పలరాజు కార్యాలయాన్ని ఉచితంగా ఉపయోగించుకునేందుకు సహకరించారు. కార్యక్రమంలో పార్స్ అడ్వైజరీ బోర్డ్ చైర్మన్ అర్జున్ రావు, రైల్వే శాఖ నుండి మోహన్ రావు, డాక్టర్ అప్పారావు, మ్యాక్స్ డైరెక్టర్ భరత్ కుమార్, స్టీల్ ప్లాంట్ నుండి వచ్చిన



టాగూర్ తదితరు ముఖ్య నాయకులు పాల్గొన్నారు. పార్స్ కార్యాలయం ప్రారంభోత్సవం అనంతరం డాక్టర్ శివ భాగ్య రావు మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో బహుజనుల రాజ్యాధికారం కోసం పూలే అంబేద్కర్ రాజ్యాధికారి సమితి విశేష కృషి చేయడం జరుగుతుందని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా రాబోయే ఎన్నికల్లో ఏవిధంగా గెలవాలనే దానిపై ఆలోచన చేస్తూ పని చేద్దామని సూచించారు. నేషనల్ సర్వే ఆఫ్ ఇండియా 2016 లెక్కల ప్రకారం రాష్ట్రంలో అత్యధిక జనాభాగా బీసీలు ఉన్నారని , ఈ నేపథ్యంలో బీసీల ముఖ్యమంత్రి చేయాలని తమ ప్రధాన అజెండా గా పెట్టుకోవడం జరిగిందన్నారు. అదేవిధంగా ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ క్రిస్టియన్ కులాలు ఎక్కువగా ఉన్న ప్రాంతాలలో ప్రత్యేక నియోజకవర్గాలు ఏర్పాటు చేయాలని ఒక కాన్సెప్ట్ గా అనుకోవడం జరిగిందని, పార్స్ బలోపేతం కోసం రాష్ట్ర వ్యాప్తంగా కమిటీ లు ఏర్పాటు చేస్తున్నాం అని, అందులో భాగంగా 10 లక్షల సభ్యత్వ నమోదు కార్యక్రమం అయిన తరువాత పార్టీ ఏర్పాటు కు వెళ్లాలని, అప్పటి వరకు ఎన్ జి వో గానే ఉండాలని అనుకున్నట్లు స్పష్టం చేశారు. పార్టీకి మీడియా అవసరం ఉండాలని భావించి త్వరలో మాస్టర్ కి ఛానల్ ని సాటిలైట్ ఛానల్ గా మార్చడం జరుగుతుందని తెలిపారు. అదేవిధంగా మరాట ఛానల్ కూడా ఏర్పాటు చేయనున్నట్లు తెలియజేశారు. విశాఖపట్నంలో పార్స్ కార్యాలయం ఏర్పాటుతో ఈ ప్రాంతంలో బలోపేతం అవడమే కాకుండా రాష్ట్ర వ్యాప్తంగా పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి బలోపేతం జరగాలని నాయకులకు సూచించారు. రాబోయే ఎన్నికల్లో కచ్చితంగా గెలుస్తామని భరోసా కల్పించారు. (మిగతా 7లో..)



### చంద్రబాబుకు మంత్రి బొత్స సవాల్

అమరావతి: ఏపీ మంత్రి బొత్స సత్యనారాయణ టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడుకు సవాల్ విసిరారు. ఆదివారం విజయ నగరంలోని ఓ ఫంక్షన్ హాలులో జరిగిన వైసీపీ నాయకుల సమావేశంలో బొత్స మాట్లాడారు. గతంలో సమ్మిట్ లు నిర్వహించారని, అయితే మరెవ్వరూ నిర్వహించనట్లుగా వాటి గురించి ఆర్భాటంగా ప్రచారాలు చేసుకున్నారని అన్నారు. (మిగతా 7లో..)

## టీడీపీ నేత అకస్మిక మరణంపై జగన్ దిగ్భ్రాంతి..

### ప్రభుత్వ లాంఛనాలతో అంత్యక్రియలు



కాకినాడ: గుండెపోటు.. మరో టీడీపీ యువనేత ప్రాణం తీసింది.. ప్రత్తిపాడు టీడీపీ ఇన్‌ఛార్జ్ వరుపుల రాజా హఠాన్మరణం ఇప్పుడు పార్టీ శ్రేణుల్ని షాక్‌కి గురి చేస్తోంది. రాజా వయసు 47 ఏళ్లే. శనివారం రాత్రి వరకూ కూడా యాక్టివ్‌గానే తిరిగిన ఆయన ఉన్నట్టుండి అస్వస్థతకు గురయ్యారు. హుటాహుటిన కాకినాడ అపోలో ఆస్పత్రికి తీసుకువెళ్లినా ఫలితం లేకుండా పోయింది. వైద్యులు గంటపాటు ఆయన్ను కాపాడేందుకు ప్రయత్నం చేసినా ఫలితం దక్కలేదు. రాజా మరణం పట్ల టీడీపీ అధినేత చంద్రబాబు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆ కుటుంబానికి ధైర్యం చెప్పేందుకు ప్రత్తిపాడు వెళ్లనున్నారు. రాజాకు నివాళులు అర్పించనున్నారు. అంత్యక్రియలకు హాజరయ్యేందుకు పలువురు టీడీపీ నేతలు కూడా వెళ్తున్నారు. హఠాన్మరణం చెందిన టీడీపీ నేత, dccb మాజీ చైర్మన్ వరుపుల రాజా అంత్యక్రియలు ప్రభుత్వ లాంచనాలతో నిర్వహించాలని నిర్ణయించింది ఏపీ ప్రభుత్వం. ఈ విషయాన్ని సీఎం జగన్ అధికారికంగా చెప్పినట్లు మాజీ మంత్రి, ఎమ్మెల్యే కన్నబాబు ప్రకటించారు వరుపుల రాజా మరణం చాలా భాధాకరమన్నారు మాజీ మంత్రి , ఎమ్మెల్యే కన్నబాబు. రాజా మరణవార్త విని సీఎం దిగ్భ్రాంతి వ్యక్తం చేశారని.. ప్రభుత్వ లాంఛనాలతో అంత్యక్రియలు జరపాలని ఆదేశించినట్లు కన్నబాబు తెలిపారు. (మిగతా 2లో..)

## దంచి కొట్టిన ఢిల్లీ ప్లేయర్స్..



బెంగళూరు ముందు భారీ టార్గెట్.. రన్ రేట్ చూస్తే పరేషాన్ అవ్వాల్సిందే.. మహిళల ప్రీమియర్ లీగ్‌లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు, ఢిల్లీ క్యాపిటల్స్ మధ్య మ్యాచ్ కొనసాగుతోంది. టాస్ ఓడి తొలుత బ్యాటింగ్ చేసిన ఢిల్లీ 20 ఓవర్లలో 2 వికెట్ల నష్టానికి 223 పరుగులు చేసింది. దీంతో బెంగళూరు ముందు 224 పరుగుల టార్గెట్ ఉంది. ఓపెనర్ షెఫాలీ వర్మ అత్యధికంగా 84 పరుగులు చేయగా, కెప్టెన్ మెగ్ లానింగ్ 72 పరుగులు చేసింది. వీరిద్దరూ తొలి వికెట్‌కు 162 పరుగులు జోడించారు. బెంగళూరు తరపున హీథర్ నైట్ రెండు వికెట్లు పడగొట్టింది.దీంతో ఢిల్లీ స్కోరు 200 పరుగులు దాటింది. టోర్నీలో శనివారం జరిగిన తొలి మ్యాచ్‌లో ముంబై ఇండియన్స్ 206 పరుగులు చేసింది. ఈ విధంగా, టోర్నమెంట్‌లోని మొదటి 2 మ్యాచ్‌ల్లోనే 200 కంటే ఎక్కువ పరుగులు రావడం గమనార్హం.టాస్ గెలిచిన ఆర్‌సీబీ మొదట బౌలింగ్ ఎంచుకుంది. పవర్‌ప్లేలోనే 50కి పైగా పరుగులు చేసిన ఢిల్లీ.. 10వ ఓవర్‌లోనే 100 పరుగుల మార్కును దాటేసింది. బెంగళూరు 7 బౌలర్లను ప్రయత్నించింది. కానీ, 12 ఓవర్లు దాటినా వికెట్లేమీ పడలేదు. ఈ సమయంలో డీసీ 135 పరుగులు కూడా చేశాడు. (మిగతా 2లో..)

## ప్రధాని మోదీ సిగ్గు పడాలి..

### సిసోడియా అరెస్ట్‌పై ఢిల్లీ సీఎం కేజ్రీవాల్



రాయ్‌పూర్: ఆమ్‌ఆద్మీ పార్టీ సీనియర్ నాయకుడు, ఢిల్లీ మాజీ ఉప ముఖ్యమంత్రి మనీశ్‌సిసోడియాను జైల్లో పెట్టిన కేంద్ర ప్రభుత్వంపై ఆప్ చీఫ్ అరవింద్ కేజ్రివాల్ మరోసారి ఆగ్రహం వ్యక్తం చేశారు. మనీశ్ సిసోడియా కేవలం ఐదేండ్లలోనే ఢిల్లీలోని ప్రభుత్వ పాఠశాలలను చక్కదిద్ది రూపురేఖలు మార్చేశారని, అందుకు బహుమానంగా ఆయనను జైల్లో పెట్టారని ఎద్దేవా చేశారు.అదేవిధంగా కర్ణాటకలో బీజేపీ ప్రభుత్వం పనులు దక్కించుకున్న కాంట్రాక్టర్ల నుంచి 40 శాతం కమిషన్ వసూలు చేస్తున్నదంటూ వచ్చిన ఆరోపణలను కేజ్రివాల్ ప్రస్తావించారు. సాధువు లాంటి మనీశ్ సిసోడియాను తప్పుడు కేసులో ఇరికించి జైలుకు పంపినవాళ్లు, కాంట్రాక్టర్ల నుంచి 40 శాతం కమిషన్ వసూలు చేసిన వాళ్లను మాత్రం వదిలేశారని విమర్శించారు. అందుకు ప్రధాని మోదీ సిగ్గుపడాలని మండిపడ్డారు. త్వరలో ఛత్తీస్‌గఢ్‌లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో అక్కడ వివిధ పార్టీల నేతలు తమ క్యాడర్‌ను అప్రమత్తం చేస్తున్నారు. ఇవాళ ఆప్ చీఫ్ కేజ్రివాల్, పంజాబ్ సీఎం భగవంత్ మాన్ కూడా తమ కార్యకర్తల్లో ఉత్తేజం నింపడం కోసం ఛత్తీస్‌గఢ్‌కు వెళ్లారు. ఈ సందర్భంగా పార్టీ శ్రేణులు రాయచూర్‌లో ఏర్పాటు చేసిన సభలో కేజ్రివాల్ మాట్లాడారు.


ప్రజా సమస్యలను మీడియా ద్వారా
ఎత్తిచూపుతూ మీడియా అధిపతిగా
ఎదగాలనుకుంటున్నారా?
అయితే రండి.
రెండు తెలుగు రాష్ట్రాల లోని 294
నియోజకవర్గాల్లో 294 మంది నాయకులు గాని
గ్రూపులుగా గాని ఆయా నియోజకవర్గాల్లో
మీడియా అధిపతులుగా చేస్తున్న ఏకైక ఛానల్
మాస్టర్ కి టీవీ ఛానల్ (అంబేద్కర్ టీవీ ఛానల్)
రండి... కదలి రండి... చేయి చేయి కలుపుదాం
అంబేద్కర్ కలలు కన్న రాజ్యాధికారాన్ని
(Master Key) సాధిద్దాం
వివరాలకు సంప్రదించండి
AP : 88869 11944
TS : 76600 27678, 88860 90484

## ఆక్యుపంక్చర్ వైద్యంతో రోగాలు నయం




నరసాపురం, మార్చి 5 (ప్రజాపాలన ప్రతినిధి) :కొవ్వలి ఫౌండేషన్, హైదరాబాద్ కాస్మిక్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఆక్యుపంక్చర్ సంస్థ ఆధ్వర్యంలో పట్టణంలోని 7 వార్డు గరల్స్ హైస్కూలు పక్క వీధిలో ఆక్యుపంక్చర్ ఉచిత వైద్య శిబిరాన్ని శని, ఆదివారాల్లో విజయవంతంగా నిర్వహించారు. పరిసర ప్రాంతాల్లోని వివిధ నొప్పులు, వ్యాధులతో బాధపడుతున్న రోగులకు ఆక్యుపంక్చర్ వైద్యం ద్వారా ఆక్యుపంచరిస్ట్, కొవ్వలి ఫౌండేషన్ కార్యదర్శి కొండా శ్రీధర్ ఉపశమనం చేశారు. ఎటువంటి మందులు, ఇంజెక్షన్లు, ఆపరేషన్లు అవసరం లేకుండా సన్నపాటి సూదులతో వైద్యం చేయడమే ఆక్యుపంక్చర్ వైద్యం ముఖ్య లక్షణమని శ్రీధర్ తెలిపారు. ప్రతి నెల కొవ్వలి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈ ఆక్యుపంక్చర్ వైద్యం ద్వారా రోగులకు ఉచిత వైద్య సేవలు అందిస్తామని శ్రీధర్ తెలిపారు.

## మెడికల్ క్యాంపులు అందరూ సద్వినియోగం చేసుకోవాలి: ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి



పల్నాడు జిల్లా ,నరసరావుపేట, మార్చి 5, (ప్రజా పాలన ప్రతినిధి): డాక్టర్ పోపూరి రాధాకృష్ణమూర్తి శతజయంతి ఉత్సవముల సందర్భముగా, జిల్లా అంధత్వ నివారణ సంస్థ వారి సౌజన్యంతో,శంకర కంటి ఆసుపత్రి పర్యవేక్షణలో , డాక్టర్ రాధా సుందర మెమోరియల్ మెడికల్ ట్రస్ట్ మరియు నరసరావుపేట రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నరసరావుపేట శాసనసభ్యులు రొటేరియన్ డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి, రోటరీ ఫాస్ట్ గవర్నర్ కేపీ రంగారావు, జిల్లా అంధత్వ నివారణ సంస్థ అధికారిని ఎ.భువనేశ్వరి, డి ఎం, అండ్ హెచ్ ఓ, డాక్టర్ జి శోభారాణి, డాక్టర్ నల్లూరి రమేష్, పల్నాడు జిల్లా అర్బన్ డెవలప్మెంట్ చైర్మన్ రొటేరియన్ మిట్టపల్లి రమేష్, రాధా సుందర మెమోరియల్ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ పోపూరి గోపాలకృష్ణమూర్తి, డాక్టర్ రమారాణి, బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ ఈఎం స్వామి మాస్టర్, మారబోయిన శ్రీనివాసరావు, తదితర రోటరీ సభ్యులు, తదితర డాక్టర్లు హాజరయ్యారు. ఈ సందర్భంగా డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి కంటి చూపు అనేది ప్రధానమైనదని, ఉదయం లేచిన దగ్గర నుండి, రాత్రి నిద్రపోయే వరకు, ఏది చేయాలన్నా ,ఏది చూడాలన్న, కళ్ళు ముఖ్యమైనవి అని పేర్కొన్నారు. ఇలాంటి మెడికల్ క్యాంపులు నిర్వహిస్తున్న రాధా సుందర ట్రస్ట్ వారికి, రోటరీ క్లబ్ సభ్యులందరికీ పేరుపేరునా అభినందనలు తెలిపారు. అదేవిధంగా నరసరావుపేట రోటరీ క్లబ్ వారు కుల మతాలకు, ప్రాంతాలకు,రాజకీయ పార్టీలకు అతీతంగా అందరూ ఏకమై, అందరూ ఒక టీం గా, అనేక సేవా కార్యక్రమాలు చేయడం మంచి సాంప్రదాయం అన్నారు. అలాగే గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ఉన్న ప్రజలు ఇలాంటి మెడికల్ క్యాంపులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ వైస్ ప్రెసిడెంట్ కపిలవాయి రాజేంద్రప్రసాద్, సెక్రెటరీ పోటు అచ్యుత్, కోశాధికారి జమ్ముల రాధాకృష్ణ, రోటరీ సభ్యులు ఎస్ కే జిలాని మాలిక్, కపిలవాయి రమేష్ చంద్ర దత్తు, యం.వి. ఆంజనేయులు, ఎం ఆర్ కె మూర్తి, గద్దం పురుషోత్తం రాజా, పాశం కృష్ణారావు, మల్లికార్జున రావు, చెక్క రాజేష్, పులిపాటి రమేష్, మురారి శెట్టి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు ఈ మెడికల్ క్యాంపు కి సుమారు 400 మంది హాజరై పరీక్షలు చేయించుకున్నారని, వారిలో కేట్రాక్ట్ పరీక్షలకు 110 మంది ఎంపికయ్యారు.

## మండలంలో యధేచ్చిగా మట్టి తవ్వకాలు... అడ్డుకున్న టిడిపి జనసేన నాయకులు



గోకవరం ప్రజా పాలన న్యూస్ మార్చ్ 5: గోకవరం చివరిలో వీరలంక పల్లే గల రాజు చెరువులో శనివారం రాత్రి 8 గంటలకు పెద్ద ఎత్తున మట్టి తవ్వకాలు జరగడంతో మండలంలో ట్రాక్టర్ యూనియన్ నాయకులు టిడిపి జనసేన నాయకుల రాజు చెరువు వద్దకు చేరుకుని పెద్ద ఎత్తున ఆందోళన చేశారు అక్రమ మట్టి తవ్వకాలలో రెండు జెసిబిలును ఆరు లారీలను అడ్డుకున్న టిడిపి జనసేన ట్రాక్టర్ యూనియన్ నాయకులు. ఈ అక్రమ మట్టి తవ్వకాలకి నియోజవర్గ బడా నాయకులు రెవెన్యూ అధికారులు అండదండలతో యెగిచ్చగా రెచ్చిపోతున్న మట్టి మాఫియా టిడిపి జనసేన నాయకులు రెవెన్యూ అధికారులకు ఫోన్ చేసి వివరణ కోరగా పొంతన లేని సమాధానాలు చెప్పి దాటి వేశారు దీంతో ఆగ్రహంతో ఊగిపోయిన. టిడిపి నాయకులు పాలూరి బోసు బాబు గునిపే భరత్ జనసేన జగ్గంపేట ఇంచార్జ్ పాఠంశెట్టి సూర్యచంద్ర లా మాట్లాడుతూ బయట నుంచి వచ్చిన జెసిబిలు లారీలు వల్ల టాక్టర్లకు పని లేకుండా పోతుందని యాజమాన్యులు ఆవేదన వ్యక్తం చేశారు

# ఒక వర్గం మీడియా ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రచారం




విజయవాడ ప్రజాపాలన ప్రతినిధి: ప్రస్తుతం రాష్ట్రంలో ఒక వర్గం మీడియా అభూత కల్పనలు సృష్టించి ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రచారం చేస్తుందని జలవనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు అన్నారు. సి.రాఘవాచారి ప్రెస్ అకాడమి చైర్మన్ కొమ్మినేని శ్రీనివాసరావు అధ్యక్షతన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధిలో మీడియా పాత్ర అన్న అంశంపై ప్రెస్ అకాడమి ఆధ్వర్యంలో విజయవాడ, ఆర్టీసీ కాంప్లెక్స్ లో జరిగిన సెమినార్ లో ఆయన మాట్లాడారు. ఈ వర్గం మీడియా అబద్ధపు కథనాల వల్ల రాష్ట్ర అభివృద్ధికి విఘాతం కలుగుతుందని అంబటి ఆవేదన వ్యక్తం చేసారు. కొన్ని మీడియా సంస్థల యాజమాన్యాల ధోరణి వల్ల జర్నలిస్టులు కూడ నిస్సహాయంగా నిలిచిపోతున్నారని ఆయన పేర్కొన్నారు.ప్రణాళిక బోర్డు ఉపాధ్యక్ష్యులు మల్లాది విష్ణు మాట్లాడుతూ ఆ రెండు పత్రికలు కావాలని బురద జల్లుతున్నాయని విమర్శించారు. ఇలాంటి తరుణంలో మీడియా పాత్రకు సంబంధించి ఇలాంటి సదస్సులు పెట్టడం వల్ల అవగాహన పెరుగుతుందని ఆయన అన్నారు. రాష్ట్రానికి 13 లక్షల కోట్ల పెట్టుబడులు వస్తుంటే తప్పుడు కథనాలు రాశారని.. రాకుండా అడ్డుకోవటానికి ప్రయత్నించారని ఆయన అన్నారు. ప్రెస్ అకాడమి చైర్మన్ కొమ్మినేని శ్రీనివాసరావు మాట్లాడుతూ గతంలో ఇవే పత్రికలు సోనియా గాంధీ, చంద్రబాబు సిబిఐ అధికారితో కలసి చీరాల వద్ద వాన్ పిక్ ప్రాజెక్టు ఆగిపోయేలా చేశాయని... రాష్ట్ర అభివృద్ధికి అడ్డు తగలటమే లక్ష్యంగా పెట్టుకొని పని చేస్తున్నాయని అన్నారు. ఒక పక్క గ్లోబల్ సమ్మిట్ జరుగుతుంటే తాలిబన్ల రాజ్యమని.. ఆఫ్రికా దేశంలా అరచాకంగా వుందంటూ రాసి ఆంధ్రప్రదేశ్ పై విషం గక్కాయని విమర్శించాయి. పత్రికలు నిర్మాణాత్మక ధోరణిలో ఉండాలని లోపాలు చూపటం తప్పు కాదని కానీ ఊహాజనిత కథనాలు వేయటం దారుణమని కొమ్మినేని అన్నారు.కలాలకు పదును పెట్టి నిజాయితీగా జర్నలిజంలో అంకిత భావంతో సమిష్టిగా కృషి చేస్తూ జర్నలిజం విలువలు పెంచాలని అధికార భాష సంఘం అధ్యక్ష్యులు విజయబాబు అన్నారు. ఏపీ ఎన్నార్టీఎస్ చైర్మన్ వేడపాటి వెంకట్ మాట్లాడుతూ అమెరికాలో ఒక్క సారి ఎన్నికలు పూర్తయిన తరువాత మళ్ళీ నాలుగున్నర ఏళ్ళ పాటు మీడీయా దేశం కోసమే పని చేస్తుందని.. ఏపీలో మాత్రం అందుకు భిన్నంగా జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయినప్పటి నుంచి వ్యతిరేక కథనాలు రాస్తునే వున్నాయని అన్నారు. రాష్ట్ర అభివృద్ధి ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని మీడియా వార్తలు రాయాలని రాష్ట్ర గ్రంధాలయ పరిషత్ అధ్యక్ష్యులు మందపాటి శేషగిరి రావు అభిలషించారు. ఈ సదస్సులో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధిలో మీడియా పాత్ర, జర్నలిజం మౌలిక సూత్రాలపై జర్నలిస్ట్ పత్రిక సంపాదకులు కృష్ణం రాజు , అసిస్టెంట్ ప్రొఫెసర్ కెవి శాంత కుమారి ప్రసంగించారు. ఆల్ ఇండియా రేడియో న్యూస్ నెట్ వర్క్ డైరెక్టర్ కొండల్ రావు, జాయింట్ డైరెక్టర్ (డిడి న్యూస్) పాముల రత్నాకర్ తో పాటు పలువురు ప్రముఖులు, సీనియర్ జర్నలిస్టులు ఈ సదస్సుకు హాజరయ్యారు.సదస్సులో భాగంగా ఆంధ్రప్రదేశ్ గ్రంధాలయ పరిషత్ వారు జర్నలిస్టులు రాసే పుస్తక రచనలకు ప్రాధాన్యతనిచ్చి కొనుగోలు చేయడానికి ఆమోదం తెలుపుతూ రాష్ట్ర గ్రంధాలయ పరిషత్ అధ్యక్ష్యులు మందపాటి శేషగిరి రావు ప్రెస్ అకాడమికి లేఖ అందించారు. ఈ కార్యక్రమాన్ని ప్రెస్ అకాడమి సెక్రటరీ మామిడిపల్లి బాలగంగాధర్ తిలక్ సమన్వయం చేసారు.

## శ్రమదానంతో పూడిక తొలగింపు



నరసాపురం, మార్చి 5 (ప్రజాపాలన ప్రతినిధి) :రామన్నపాలెం మెయిన్ కెనాల్ మట్టితో పూడుకుపోయి శివారు గ్రామాల పంట పొలాలకు నీరు అందక పోవడంతో యర్రంశెట్టివారి పాలెం గ్రామానికి చెందిన సుమారు వందమంది రైతులు ఆదివారం రామన్నపాలెం బ్రిడ్జ్ వద్ద శ్రమదానంతో కాలువలోని పూడికను తొలగించారు. ఈ సందర్భంగా పలువురు రైతులు మాట్లాడుతూ దాల్వా పంటకు తమ గ్రామానికి చెందిన శివారు భూములకు నీరు అందక సుమారు150 ఎకరాల వరి చేలు ఎండిపోయే పరిస్థితి ఉందని తెలిపారు. తమ పంట భూములకు పంట నీరు ఈ కాలువ ద్వారానే రావలసి ఉండగా రామన్నపాలెం వద్ద కాలువపై కొత్తగా బ్రిడ్జి నిర్మాణం చేపట్టిన కారణంగా కాలువ పూర్తిగా మట్టితో పూడుకుపోయి తమ భూములకు పంట నీరు సరిగా అందకపోవడంతో తాము పలుసార్లు ఆర్ అండ్ బి, ఇరిగేషన్ అధికారులతో మాట్లాడినా ఫలితం లేకపోవడంతో తాము ఈరోజు శ్రమదానంతో కాలువ పూడిక పనులు చేపట్టామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి మాజీ వైస్ చైర్మన్ యర్రంశెట్టి త్రినాధ వెంకట నరసింహారావు (బాబులు), కూనపరెడ్డి సూర్యనారాయణ, కట్టా వెంకటేశ్వర్లు, కూనపురెడ్డి శ్రీనివాస్, గ్రామానికి చెందిన పలువురు రైతులు పాల్గొన్నారు.

## ముదునూరి కుమార్తెను ఆశీర్వదించిన ముఖ్యమంత్రి జగన్



యలమంచిలి, మార్చి 5 (ప్రజాపాలన ప్రతినిధి) : ప్రభుత్వ చీఫ్ విప్, నరసాపురం శాసనసభ్యులు ముదునూరి ప్రసాదరాజు కుమార్తె వివాహ రిసెప్షన్ కార్యక్రమంలో పాల్గొనేందుకు ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదివారం సాయంత్రం కలగంపూడి హెలిపాడ్ కు చేరుకున్నారు. ఆయనకు శాసనసభ్యులు ముదునూరి ప్రసాదరాజు స్వాగతం పలికారు. అనంతరం ముఖ్యమంత్రి జగన్ స్థానిక ఢిల్లీ పబ్లిక్ స్కూల్ ఆవరణలోని వివాహ వేదిక వద్దకు చేరుకొని ఆశీర్వదించారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి స్వాగతం పలికిన వారిలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, దేవాదాయశాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ, రాష్ట్ర శాసనమండలి చైర్మన్ కొయ్యే మోషన్ రాజు, రాష్ట్ర రోడ్లు భవనాలు శాఖ మంత్రి మరియు జిల్లా ఇన్చార్జి మంత్రి దాడిశెట్టి రాజా, రాష్ట్ర పౌర సరపాల శాఖా మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు, రాష్ట్ర హొంశాఖ మంత్రి శ్రీమతి తానేటి వనిత, జడ్పీ చైర్మన్ కవురు శ్రీనివాస్, ఏలూరు జిల్లా ఇన్చార్జి మంత్రి మరియు రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పినిపె విశ్వరూప్, పార్లమెంట్ సభ్యులు మిథున్ రెడ్డి, కోటగిరి శ్రీధర్, రాజ్యసభ ఎంపీ పిల్లి సుభాష్ చంద్రబోస్, ఉమెన్ కమిషన్ చైర్మన్ శ్రీమతి వాసిరెడ్డి పద్మ, మాజీ మంత్రులు చెరుకువాడ శ్రీరంగనాథరాజు, శాసనసభ్యులు గ్రంధి శ్రీనివాస్, దూలం నాగేశ్వరరావు, ఏపీ ఎస్ డి ఏ వైస్ చైర్మన్ వి. రఘురాం, డిసిసిబి చైర్మన్ పివిఎల్ నరసింహారావు, డీసీఎంఎస్ చైర్మన్ వెంద్ర వెంకటస్వామి, ఎం ఎస్ ఎం ఈ చైర్మన్ వంకా రవీంద్రనాథ్, కరగంపూడి సర్పంచ్ శ్రీమతి వి.విష్ణు ప్రియ, ఎంపీటీసీ సభ్యులు దేగల సూర్య ప్రభ, బీసీ వెల్ఫేర్ కార్పొరేషన్ డైరెక్టర్ వి.రఘురామ్, ఎస్సీ కమిషన్ మెంబర్ చెల్లం ఆనంద్ ప్రకాష్, శెట్టిబలిజ కార్పొరేషన్ చైర్మన్ గుబ్బల తాతయ్య, ఎంబీసీ కార్పొరేషన్ చైర్మన్ పెంద్ర వీరన్న, ఏపీ ఉమెన్ కమిషన్ మెంబర్ శ్రీమతి బూసి వినీత, స్థానిక ప్రజాప్రతినిధులు యడ్ల తాతాజీ, బంగారు ఉషారాణి, గోకరాజు రాము, తదితరులు ఉన్నారు.

## పశువులు అడ్డు వచ్చి అదుపుతప్పిన బైక్

**హనుమంతుని గూడెంలో ప్రమాదం నలుగురికి తీవ్ర గాయాలు.**



నూజివీడు ప్రజాపాలన ప్రతినిధి: నూజివీడు మండలం హనుమంతునిగూడెం గ్రామం వద్ద ఆదివారం పశువులు అడ్డు రావడంతో అదుపుతప్పి పడిపోయిన ద్విచక్ర వాహనం. ఈ ప్రమాదంలో గ్రామానికి చెందిన ప్రత్తిపాటి నాగరాజు, భార్య రాణి, కుమారుడు కుమార్తెలు సుధీర్, కీర్తన లకు గాయాలయ్యాయి. సమీపంలోని వారు అందించిన సమాచారంతో 108 అంబులెన్స్ లో క్షతగాత్రులను నూజివీడు ఏరియా ఆసుపత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఈ ఘటన గ్రామంలో సంచలనంగా మారింది. విచక్షణారహితంగా ప్రధాన రహదారుల పైకి పశువులను తోలడంతో ఈ ప్రమాదాలు సంభవిస్తున్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రోడ్లపై పశువుల సంచారంతో నిత్యం ప్రమాదాలలో గాయపడుతున్నారని ద్విచక్ర వాహన చోదకులు వాపోతున్నారు. ఇకనైనా పశువులను రోడ్లపైకి రానివ్వకుండా తగిన జాగ్రత్త చర్యలు చేపట్టాలని అధికారులను కోరుతున్నారు.

## శ్రీ కొండలమ్మవారి దేవస్థానం కాటేజ్ లో పేకాట శిబిరం



గుడ్లవల్లేరు, ప్రజాపాలన ప్రతినిధి:గుడ్లవల్లేరు మండలం వేమవరం శ్రీ కొండలమ్మవారి దేవస్థాన కాటేజ్ లో జరుగుతున్న పేకాట శిబిరంలో పోలీసుల మెరుపు దాడి చేసి 23మంది జూదరుల అరెస్ట్ చేశారు,2.86 లక్షలు స్వాధీనం చేసుకున్నారు. పేకాట రాయుళ్ళలో ఎక్కువ మంది గుడివాడకు చెందిన ప్రభుత్వ శాఖల ఉద్యోగులు అని గుర్తించినట్లు సమాచారం.

## దంచి కొట్టిన ఢిల్లీ ప్లేయర్స్..

(మొదటి పేజీ తరువాయి)

9.4 ఓవర్లలో 100 పరుగుల భాగస్వామ్యం..

ఢిల్లీ ఓపెనర్ షెఫాలీ వర్మ, మెగ్ లానింగ్ 10వ ఓవర్లో 100 పరుగుల భాగస్వామ్యాన్ని పూర్తి చేశారు. పవర్‌ప్లేలో వికెట్ నష్టపోకుండా 58 పరుగులు చేసిన తర్వాత కూడా ఇద్దరూ దూకుడుగా బ్యాటింగ్ చేశారు. షెఫాలీ 31 బంతుల్లో యాభై పరుగులు పూర్తి చేసింది. అదే సమయంలో, లానింగ్ కూడా తర్వాతి ఓవర్‌లో 30 బంతుల్లో హాఫ్ సెంచరీ సాధించింది. ఈ క్రమంలో 162 పరుగుల భాగస్వామ్యం తర్వాత లానింగ్ (72) వికెట్ కోల్పోయింది. ఆ తర్వాత వెంటనే షెఫాలీ వర్మ (84) వికెట్ కోల్పోయింది.

పవర్‌ప్లేలో వికెట్ కోల్పోని ఢిల్లీ క్యాపిటల్స్..

మెగ్ లానింగ్, షెఫాలీ వర్మ టాస్ ఓడిపోయిన ఢిల్లీ క్యాపిటల్స్‌కు స్థిరమైన ప్రారంభాన్ని అందించారు. వీరిద్దరూ కలిసి 5 ఓవర్ల పాటు వికెట్ కోల్పోకుండా 37 పరుగులు చేశారు. బెంగళూరు నుంచి పవర్‌ప్లే చివరి ఓవర్‌ను బౌలింగ్ చేయడానికి సోఫీ డివైన్ వచ్చింది. ఈ ఓవర్‌లో షెఫాలీ, లానింగ్ 20 పరుగులు చేశారు. దీంతో జట్టు స్కోరు 6 ఓవర్లలో వికెట్ నష్టపోకుండా 57 పరుగులుగా మారింది.

రెండు జట్ల ప్లేయింగ్-11 ఇదే..

రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు: స్మృతి మంధాన (కెప్టెన్), దిశా కసత్, సోఫీ డివైన్, ఎల్లీస్ పెర్రీ, హీథర్ నైట్, రిచా ఘోష్, కనికా అహుజా, ఆశా శోభన, ప్రీతీ బోస్, మేగన్ షుట్, రేణుకా సింగ్.

ఢిల్లీ క్యాపిటల్స్: మెగ్ లానింగ్ (కెప్టెన్), షఫాలీ వర్మ, ఎల్లీస్ క్యాప్సే, జెమిమా రోడ్రిగ్స్, మరియన్ కాప్, తానియా భాటియా, రాధా యాదవ్, శిఖా పాండే, జెస్ జోనాసెన్, అరుంధతీ రెడ్డి, తారా నోరిస్.

## టీడీపీ నేత అకస్మిక మరణంపై జగన్ దిగ్భ్రాంతి..

(మొదటి పేజీ తరువాయి)

1976 ఆగస్టు 14న జన్మించిన వరుపుల రాజా 2004లో మండలాధ్యక్షుడిగా రాజకీయాల్లోకి వచ్చారు. కాంగ్రెస్ హయాంలో డీసీసీబీ ఛైర్మన్ చేశారు. తర్వాత ఆప్కాబ్ వైస్ ఛైర్మన్‌గా పనిచేశారు. 2019 ఎన్నికల్లో ప్రత్తిపాడు నుంచి గా పోటీ చేసిన ఆయన స్వల్ప ఓట్ల తేడాతో ఓటమి పాలయ్యారు. ఉమ్మడి తూర్పు గోదావరిలో కీలక నేతగా ఎదగుతున్న దశలో హఠాన్మరణం సన్నిహితుల్ని, పార్టీ నేతల్ని, కార్యకర్తల్ని దిగ్భ్రాంతికి గురి చేసింది.ప్రస్తుతం ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో.. బొబ్బిలి, సాలూరు నియోజకవర్గాలకు పార్టీ పరిశీలకుడిలా రాజా ఉన్నారు. 3 రోజులుగా స్థానికంగా తిరుగుతూ క్యాడర్‌లో ఉత్సాహం నింపుతూ అందర్నీ సమన్వయం చేసుకునే బాధ్యత భుజాన వేసుకున్నారు.. వీకెండ్ కావడంతో శనివారం సొంత నియోజకవర్గానికి వచ్చారు. రాత్రి 7 గంటల వరకూ తనను కలిసేందుకు వచ్చిన సన్నిహితులు, కార్యకర్తలతో మాట్లాడారు. కాసేపటికే అస్వస్థతకు గురవడంతో వెంటనే కాకినాడ తరలించారు. హార్ట్ ఎటాక్‌తో ఆయన చికిత్స పొందుతూ కన్నుమూశారు.రాజాను ముందు ఒక ఆస్పత్రికి తీసుకువెళ్లినా అక్కడి నుంచి మెరుగైన వైద్యం కోసం అపోలో ఆస్పత్రికి షిఫ్ట్ చేశారు. ఈదారిలోనే ఆయన నొప్పితో విలవిల్లాడిపోయారు. కారు దిగిన వెంటనే కుప్పకూలిపోయారు. సీపీఆర్ చేసినా, ఎన్ని ప్రయత్నాలు చేసినా ఉపయోగం లేకుండాపోయింది.

# సామినేని విశ్వనాథం ఆశయాలతో ప్రజల ముందుకెళ్తాం: ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను

జగ్గయ్యపేట మార్చి 5 ప్రజాపాలన ప్రతినిధి: ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను తండ్రి విశ్వనాథం కాం స్య విగ్రహాన్ని అతిరథ మహారదుల మధ్య అంగరంగ వైభవంగా ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమా నికి ముఖ్య అతిథులుగాఎమ్మెల్సీ మరియు మాజీ కేంద్ర మంత్రివర్యులు ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు,రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రివర్యులు జోగి రమేష్,,మా జీ హెూం శాఖ మంత్రివర్యులు వసంత నాగేశ్వరరావు, శాసనమండలి సభ్యులు తోట త్రిమూర్తులు, నందిగా మ,మైలవరం,తిరువూరు శాసనసభ్యులైన మొండి తోక జగన్మోహన్రావు ,వసంత కృష్ణ ప్రసాద్, కొక్కిలిగ డ్డ రక్షణ నిధి,ప్రముఖ పారిశ్రామికవేత్త సామినేని రవి చంద్,యువ





నాయకులు సామినేని వెంకట కృష్ణ ప్ర సాద్ బాబుతో కలిసి అభిమాను లు హర్షధ్వనాల మ ధ్య సర్దార్ సామినేని విశ్వనాథం విగ్రహాన్ని ఆవిష్కరిం చారు.సర్దార్ సామినేని విశ్వనాథం జగ్గయ్యపేట ప ట్టణానికి చేసిన అభివృద్ధి, పట్టణానికి అందించిన సేవలు, భవిష్యత్ తరాలకు స్ఫూర్తిదా యకంగా నిలు స్తాయని ఎమ్మెల్సీ మరియు మాజీ కేంద్ర మంత్రివర్యు లు ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు అన్నారుప్రజల కోసం అ హర్నిశలు వారి సమస్యల పరిష్కారం కోసం చేసిన కృషి భవిష్యత్ తరాలకు ఆదర్శమని అన్నారు, త్రాగు నీరు,విద్యుత్తు తో పాటు పేద విద్యార్థుల చదువు కో సం ఆయన చేసిన కృషి ఈనాటికీ ప్రతి ఒక్కరూ చె ప్పుకోవడం స్ఫూర్తిదాయకమని అన్నారుఈ సంద ర్భంగా ఉ దయభానుమాట్లాడుతూ తన తండ్రి గారైన సర్దార్ సామినేని విశ్వనాథం ఆశయాల సాధనలో ని యోజకవర్గ ప్ర జలందరి ఆశీర్వాదంతో ముందుకు వె ళ్తానని అన్నారు,ఈ కార్యక్రమానికి విచ్చేసిన ప్రతి ఒ క్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు.ఈ సం దర్భంగా సామినేని రవిచంద్ మాట్లాడుతూ నిత్యం సమాజంలోని సమస్యల గురించి పంచాయతీలు చే స్తున్న మా తండ్రి క్రమశిక్షణను, నిబద్ధతను ఆదర్శంగా తీసుకొని తమంత ముందుకు వెళ్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో సర్దార్ సామినేని విశ్వనాథం కుమార్తె ఉ దయ్ శ్రీ జయ శ్రీ, చాముండేశ్వరి,ప్రభుత్వవిప్ శా సనసభ్యులు సామినేని ఉ దయభాను సతీమణి సా మినేని విమలభాను , ప్రముఖ పారిశ్రామిక వేత్త సా మినేని రవిచంద్ సతీమణి రమా , కేడీసీసీ బ్యాంక్ చైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు, మున్సిపల్ చైర్మన్ రం గాపురం రాఘవేంద్ర ,వైస్ చైర్మన్లు తుమ్మల ప్రభా కర్, వివిధ మండలాల అధ్యక్షు లు,వివిధ గ్రామలస ర్పం చులు, జడ్పీటీసీలు,ఎ ంపీటీసీలు, ఎంపీపీలు, సొ సైటీ అధ్యక్షులు, పట్టణ ముఖ్య నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు

## సామినేని విశ్వనాథం విగ్రహావిష్కరణ కార్యక్రమంలో ఎమ్మెల్యే మొండితోక జగన్ మోహన్ రావు



జగ్గయ్యపేట మార్చి 5 ప్రజా పాలన ప్రతినిధి పట్టణం లోని ఆర్టీసీ బస్టాండ్ దగ్గర సామినేని విశ్వనాథం కాం స్య విగ్రహాన్ని ఆవిష్కరించారు ఈ కార్యక్రమానికి ము ఖ్యఅతిథిగా నందిగామ ఎమ్మెల్యే మొండితోక జగన్మో హన్ రావు పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో భాగంగా ఆయన మాట్లాడుతూపెద్దరికానికి నిలువుటద్దం సా మినేని విశ్వనాథంఅన్నారు జగ్గయ్యపేటకు దశ, దిశా నిర్దేశించిన వ్యక్తి సామినేని విశ్వనాథం అన్నారుతండ్రి అడుగుజాడల్లో నడుస్తూ, ఆయన గౌరవాన్ని కాపాడు తూ, నిత్యం ప్రజలకు సేవలు అందిస్తున్న వ్యక్తి ప్రభు త్వ విప్ సామినేని ఉదయభానని కొనియాడారుఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

## సంస్కృత భాషా వ్యప్తిపై విద్యార్థులు అవగాహన కల్గిఉండాలి: మున్సిపల్ కమిషనర్ మురళీకృష్ణ




గుడివాడ : సంస్కృత భరతి గుడివాడ శాఖ బాలకేంద్రం అధ్వర్యంలో సంసృత భాషాపై విద్యార్థులకు అవగాహన కల్పించడం అభినందనీయమాని మున్సిపల్ కమిషనర్ వి.మురళీకృష్ణ అన్నారు. ఆదివారం స్థానిక సత్యనారయణపురంలోని ఉపద్రష్ట సత్రంలోని బాలకేంద్రంలోని స్సంస్కృ భారతి వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా పాల్గొన్న మున్సిపల్ కమిషనర్ మురళీకృష్ణ మాట్లాడుతూ సంస్కృత భాషా వ్యప్తికి చిన్నారులకు అవగాహన కల్పించడం శుభపరిమనంన్నారు.

## విద్యతోనే సమాజంలో అసమానతాలు తొలగింపు

విద్యతోనే సమాజంలో అసమానతలు తొలగింపు సాద్యమాని మున్సిపల్ కమిషనర్ వడ్లాది మురళీకృష్ణ అన్నారు. ఆదివారం స్థానిక ధనియాలపేటలోని ప్రణవాశ్రమము పర్యవేక్షణలో నిర్వహిస్తున్న త్రివిక్రమ బాల చాత్రాలయం 16వ వార్షికోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా పాల్గొన్న మున్సిపల్




కమిషనర్ మురళీకృష్ణ మాట్లాడుతూ విద్యతోనే దేశభివృద్ధి ముడిపడిఉ ందన్నారు. ఈ సందర్బంగా రోటరీక్లబ్ అర్థిక వితరణతో అందించిన ఎల్ఇడి టివిని విద్యార్థులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపద్రష్ట రామస్వామి శాస్త్రి, పిన్నమనేని భవాని, చోడవరపు విజయకుమార్, ఉ పద్రష్ట రమణమూర్తి, దినవాహి కుమార్ విద్యార్థులు పాల్గొన్నారు.ఆశ్రమ పీఠాదిపతి సైర్వానంద సరస్వతి, పర్వతనేని చంద్రశేఖరరావు, నారయణరెడ్డి, డిఆర్బి ప్రసాద్, రామథేణు వేణుబాబు, వీరశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## చౌడేశ్వరి అమ్మవారి జ్యోతిర్మ హెూత్సవాలలో వైసిపి ఇన్చార్జ్ వెంకటేష్ ప్రత్యేక పూజలు

చీరాల, మార్చి 05, ప్రజాపాలన : చీరాల మండలం దేవాంగపురిలో,24 ముఠాల సేనాధిపతుల ఆధ్వర్యంలో, శ్రీ చౌడేశ్వరి అమ్మవారి జ్యోతిర్మహెూత్సవముల పూజా కార్యక్రమాలలో, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ చీరాల నియోజక వర్గ ఇంచార్జీ కరణం వెంకటేష్ పాల్గొని, అమ్మవారి కి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొని, స్వయంగా వడ్డన చేశారు.తొలుత కమిటీ సభ్యులు, స్థానిక వైసీపీ నేతలు, వైసిపి ఇన్చార్జి కరణం వెంకటేష్ కు ఘన స్వాగతం పలికారు. మర్యాదపూర్వకంగా సన్మానించి, ఉ త్సవాలలో అమ్మవారికి ప్రత్యేక పూజలు వెంకటేష్ చేతుల మీదగా చేయించారు.కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ జంజనం శ్రీనివాసరావు, పృధ్వి ధనుంజయ, ఆసోది అంకాళ రెడ్డి, దేవేంద్ర, కొలుకుల వెంకటేష్, బక్కా చిన అద్దంకి రెడ్డి, బొడ్డు సుబ్బారావు, బట్టా లీలా నంద ప్రసాద్, కీర్తి వెంకటరావు, బత్తుల అనిల్, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# దుర్గమ్మను దర్శించుకున్న సినీ గాయకులు



విజయవాడ, ప్రజాపాలన ప్రతినిధి : సినీ గాయకులు సాకేత్, హారిక, సోని ఇంద్రకీలాద్రిపై కొలువుదీరిన కనకదుర్గమ్మను ఆదివారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. దర్శనానంతరం వేదపండితులు వేదాశీస్సులు అందించగా, దేవస్థానం అధికారులు అమ్మవారి ప్రసాదాన్ని అందజేశారు. త్వరలో రెండు చిత్రాలకు సంగీత దర్శకత్వం వహించనున్నట్లు వర్ధమాన సినీ గాయకుడు సాకేత్ ఈ సందర్భంగా తెలిపారు. దుర్గమ్మను దర్శించుకోవడం సంతోషంగా ఉందని, చల్లని తల్లి క్రపకటాక్షాలు ప్రజలందరిపై ఉండాలని ఆయన ఆకాంక్షించారు. తన పాటలను తెలుగు ప్రేక్షకులు ఎంతగానో ఆదరిస్తున్నారన్నారు. త్వరలో రెండు సినిమాలకు సంగీత దర్శకత్వం కూడా వహించనున్నట్లు చెప్పారు. ఇప్పటికే ఆ ప్రాజెక్టులు ప్రారంభించినట్లు సాకేత్ వివరించారు. నగరానికి రావడం, దుర్గమ్మను దర్శించుకోవడం ఎంతో ఆనందంగా ఉందని సింగర్స్ సోని, హారిక తెలిపారు. వారితోపాటు వెంకట్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## ముగ్గులు సంస్కృతి, సాంప్రదాయాలలో భాగం

నరసాపురం, మార్చి 5 (ప్రజాపాలన ప్రతినిధి) :స్థానిక రాయపేటలోని జక్కంవారి వీధిలో కొలువై ఉన్న శ్రీ గోగులమ్మ అమ్మవారి జాతర మహెూత్సవాల సందర్భంగా శనివారం జక్కంవారివీధిలో మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ ముగ్గుల పోటీలకు రాష్ట్ర మహిళ కమిషన్ మాజీ సభ్యురాలు, పశ్చిమగోదావరి జిల్లా తెలుగు మహిళా అధ్యక్షురాలు డాక్టర్ శిరిగినీడి రాజ్యలక్ష్మి న్యాయ నిర్ణేతగా వ్యవహరించారు. ఈ సందర్భంగా డాక్టర్ రాజ్యలక్ష్మి మాట్లాడుతూ ముగ్గులు మన భారతదేశ సంస్కృతి, సాంప్రదాయాలలో భాగమని అన్నారు. ఈ సందర్భంగా ముగ్గుల పోటీల విజేతలను ఆమె అభినందించారు. శ్రీ గోగులమ్మ అమ్మవారి ఉత్సవకమిటీ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి రాజ్యలక్ష్మితో పాటు న్యాయనిర్ణేతలుగా వలవల సావిత్రి, రంగినీడి భరణి వ్యవహరించారు.ఈ పోటీలలో విజేతలు కె. శేషు, డి.నాగజ్యోతి, అమ్మాజీ, కె. గౌరి, ఎం భార్గవి, బి. వరలక్ష్మీ, రత్నకుమారి, హర్షితలు నిలిచి బహుమతులు అందుకున్నారు.



## ముస్లిం మైనార్టీల అభివృద్ధికి తన వంతు కృషి చేస్తా: ఎమ్మెల్యే కిలారి



పొన్నూరు మార్చ్5( ప్రజా పాలన ప్రతినిధి ) :ముస్లింల ఆర్థిక అభివృద్ధి కోసం తన వంతు కృషి చేస్తానని ఎమ్మెల్యే కిలారి రోశయ్య అన్నారు. ఆదివారం స్థానిక షాదీ ఖానా పక్కన అంజుమన్ ఏ ఇస్లామియా అసోసియేషన్ ఆధ్వర్యంలో షాపింగ్ కాంప్లెక్స్ నూతన నిర్మాణం శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్నారు. అంజుమన్ కమిటీ పేద ముస్లింలకు ఆర్థిక సహాయం చేయటం లో భాగంగా ఆర్థిక వనరులు చేకూర్చుకోవడం అభినందనీయమని పేర్కొన్నారు. ప్రభుత్వం ఇప్పటికే ముస్లింలకు అనేక సంక్షేమ కార్యక్రమాలు అందించడమే కాకుండా ఇటికంపాడు రోడ్డు లో కోటి రూపాయలతో షాదీ ఖానా నిర్మిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు షేక్ మహమ్మద్ (మాము), రాష్ట్ర మైనారిటీ కార్పొరేషన్ సభ్యుడు షేక్ సైపుల్లా, సభ్యులతోపాటు వివిధ మసీదుల సంఘ పెద్దలు, పాల్గొన్నారు.

## ఏర్పేడులో మండుతున్న మటన్ ధర

తిరుపతి జిల్లా ఏర్పేడు మండల కేంద్రంలోని ఏర్పేడు లో మటన్ ధరలు ఆదివారం రోజు మటన్ కేజీ ధరఎనిమిది వంద రూపాయలు పలికింది. ఎక్కడా లేనివిధంగా ఏర్పేడులో మటన్ ధరలు ఉండడం వలన ప్రజలు అందరూ వాపోతున్నారు. కావున ఆహార నియంత్రణ అధికారులు వెంటనే స్పందించి



ధరలు నియంత్రించాలని ,ముని రామయ్య అనే వ్యక్తి ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే ధరలు నియంత్రించి, తూకంలో తేడాలు కూడా సవరించగలరని అధికారులను ప్రజలు కోరుతున్నారు.

## రీస్ హాస్పిటల్ (అమెరికన్ హాస్పిటల్) నందు ఉచిత వైద్య శిబిరం

ఏర్పేడు ప్రజా పాలన ప్రతినిధి :ఏర్పేడుకు మూడు కిలోమీటర్ల దూరంలో గల రీస్ హాస్పిటల్ (అమెరికన్ హాస్పిటల్) నందు ఉచిత వైద్య శిబిరం సోమవారం నిర్వహించబడుతుంది. కావున ప్రజలందరూ వైద్య పరీక్షలు నిమిత్తం హాస్పిటల్ నందు ఉచితంగా పొందగలరని హాస్పిటల్ డైరెక్టర్ ఏమోజే ఊరు ఊరు వ్యాన్ ద్వారా ప్రచారం నిర్వహించడం జరిగినది. దీనిని గమనించి రేపు ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు ఉచిత వైద్య శిబిరం నిర్వహించబడునని తెలియజేశారు.

## పొయ్యలో వైద్య శిబిరం విజయవంతం




(ప్రెస్ క్లబ్-శ్రీకాళహస్తి) ప్రజా పాలన ప్రతినిధి: తొట్టంబేడు మండలంలోని పొయ్య గ్రామంలో శ్రీకాళహస్తి ప్రెస్ క్లబ్, ఎంజిఎం హాస్పిటల్స్ సంయుక్తంగా ఆదివారం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరం విజయవంతమైంది. సుమారు100 మంది గ్రామస్తులు వైద్య శిబిరంలో పాల్గొన్నారు. ఎంజీఎం వైద్యులు వారిక ఆరోగ్య సలహాలు, సూచనలు అందజేశారు. అవసరమైన వారికి మందులు పంపిణీ చేశారు. వైద్యయ శిబిరానికి ముఖ్యఅతిథిగా హాజరైన వైసిపి మండల కన్వీనర్ ఉన్నం వాసుదేవ నాయుడు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల వద్దకే కార్పొరేట్ వైద్యం అందేలా ఎంజీఎం హాస్పిటల్, శ్రీకాళహస్తి ప్రెస్ క్లబ్ చేస్తున్న ప్రయత్నం కొనియాడదగిందన్నారు. పొయ్య గ్రామ సర్పంచ్ సక్కుబాయమ్మ, మణి, ఎంజీఎం వైద్యులు వివేక్ చైతన్య, దిలీప్, పవన్, అభిషేక్, సిబ్బంది చరణ్, మధు పాల్గొన్నారు.

## వాహనాలను తనిఖీ చేసిన ట్రాఫిక్ ఎస్సై విజయ్ కుమార్ నాయక్



శ్రీకాళహస్తి ప్రజాపాలన ప్రతినిధి: తొట్టంబేడు...మండలంలోని చిన్న సింగమాల పూతలపట్టు నాయుడుపేట జాతీయ రహదారిపై ట్రాఫిక్ ఎస్ఐ విజయ్ కుమార్ నాయక్ ఆధ్వర్యంలో వాహనాలను తనిఖీ చేస్తూ వాహనదారులకు ట్రాఫిక్ నియంత్రణపై అవగాహన కల్పించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన వాహన దారులను రేణిగుంట నాయుడుపేట జాతీయ రహదారి విస్తరణ పనులు జరుగుతుండడంతో ట్రాఫిక్ కు అంతరాయం కలగకుండా , ఎటువంటి ప్రమాదాలకు తావు లేకుండా వాహనదారులు ప్రయాణించాలని , అదేవిధంగా సరైన అనుమతులతో ఉన్న వాహనాలనుఉపయోగించాలని ఆయన వాహనదారులను కోరారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ శివకుమార్, ట్రాఫిక్ కానిస్టేబుల్ బాలాజీ సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదం



జగ్గంపేట ప్రజా పాలన ప్రతినిధి. కాకినాడ జిల్లా గండేపల్లి మండలం గండేపల్లి నుంచి మల్లేపల్లి వచ్చే జాతీయ రహదారిపై ఇండియన్ ఆయిల్ బంకు ఎదురుగా రోడ్డు ప్రమాదం. ముందు వెళ్తున్న ప్రైవేట్ బస్సు, వెనక వస్తున్న క్రీటా కారు స్లో అవుతున్న క్రమంలో కారు వెనుక వస్తున్న ఐచర్ వ్యాన్ వెనుక నుంచి బలంగా ఢీ కొట్టింది. దీంతో కారు ముందు ఉన్న ప్రైవేట్ కంపెనీకి చెందిన బస్సులోకి దూసుకుపోయింది. కారు ముందు,వెనక భాగాలు నుజ్జునుజ్జాయి.స్థానికులు బస్సు కింద ఇరుక్కున్న కారుని చాకచక్యంగా బయటకు లాగీ, క్షతగాత్రులను అంబులెన్స్ ద్వారా ఆసుపత్రికి తరలించారు. కారులో ప్రయాణిస్తున్న విశాఖపట్నం కి చెందిన భార్యా ,భర్తతో పాటు చిన్న పాప ఉన్నారు. వారికి గాయాలు కాగా కారును ఢీకొన్న వ్యాను డివైడర్ పైకి దూసుకుపోయింది...

జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన


## సంపాదకీయం

సోమవారం 06, మార్చి 2023

## గవర్నర్ వ్యవస్థ నిర్వీర్యం

4, 5, 8వ శాసనసభ ఆమోదించిన 10 ముఖ్యమైన బిల్లుల పట్ల గవర్నర్ తమిళిసై వ్యవహరిస్తున్న తీరు గర్హనీయం. ఆ బిల్లులను ఆమోదించాలి, లేదా తిరస్కరించాలి. కానీ గవర్నర్ ఆ బిల్లులను తనవద్దే పెట్టుకొని రాజ్యాంగానికి విరుద్ధంగా వ్యవహరిస్తున్నారు. మొన్నా మధ్య మంత్రి సబితను తనవద్దకు పిలిపించుకున్న గవర్నర్ యూనివర్సిటీ కామన్ రిక్రూట్‌మెంట్ బిల్లుకు సంబంధిన సందేహాలను నివృత్తి చేసుకున్నారు. అయినా కూడా బిల్లుకూ మోక్షం లభించకపోవడం శోచనీయం. ఇదిలా ఉంటే గవర్నర్ వద్ద ఉన్న పెండింగ్ బిల్లులను ఆమోదించి వెనక్కి పంపేవిధంగా ఉత్తర్వులు ఇవ్వాలని సుప్రీంకోర్టును తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఆశ్రయించడం అభినందనీయం.కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం చేస్తున్నదేమిటి? బీజేపీయేతర ప్రభుత్వాలు పాలిస్తున్న రాష్ట్రాల్లో అక్కడి ప్రభుత్వాన్ని, అస్థిరపరిచేవిధంగా, గవర్నర్లను పావుగా వాడుకొని రాజకీయ పబ్బం గడపడమా? ఒక్క తెలంగాణలోనే కాదు, తమిళనాడు, కేరళ, పశ్చిమబెంగాల్, ఢిల్లీ, పంజాబ్ వంటి విపక్షాలు పాలిస్తున్న రాష్ట్రాల్లో బీజేపీ వ్యవహరిస్తున్న తీరిది. 'మీ మంత్రి మండలిలో ఒక మంత్రి నాకు నచ్చలేదు. అందుకని రేపటిలోగా ఆ ఫలానా మంత్రి రాజీనామా చేయాలి' అని కేరళ సీఎం విజయన్‌కు అక్కడి గవర్నర్ ఆరిఫ్ ఖాన్ తాఖీదు పంపారు. ఎంత దుర్మార్గం. మంత్రిని రాజీనామా చేయాలని అడిగే హక్కు గవర్నర్లకు ఎక్కడిది? ఏ రాజ్యాంగంలో ఉంది?ఇక ఢిల్లీ విషయమంటే మరీ ఘోరం. ఢిల్లీ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో ఆప్ ఘన విజయం సాధించడంతో 15 ఏండ్ల తర్వాత మొదటిసారిగా బీజేపీ చేతిలోంచి చేజారి పోయింది. బీజేపీ పెద్దలను ఆనందింపజేయడం కోసం ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ రంగంలోకి దిగారు. ఎట్లాగైనా ఢిల్లీ మున్సిపల్ మేయర్ పదవిని బీజేపీ వాళ్లకు కట్టబెట్టాలని ప్రయత్నించారు. 250 సీట్లున్న ఢిల్లీ మున్సిపల్ కార్పొరేషన్‌లో ఆప్ (134) సీట్లు గెలుచుకున్నది. స్పష్టమైన ఆధిక్యత ఆప్‌కు ఉన్నది. కానీ, రాజ్యాంగ విరుద్ధంగా నామినేటెడ్ సభ్యులను గవర్నర్ నియమించి వారికీ ఓటు హక్కు కల్పించి రచ్చ చేశాడు. అప్పుడు విధిలేక సీఎం కేజ్రీవాల్ సుప్రీంకోర్టుకు వెళ్లారు. నామినేటెడ్ సభ్యుల సభ్యత్వాన్ని సుప్రీంకోర్టు రద్దుచేసి, 24 గంటల్లో ఎన్నికలు నిర్వహించాలని ఢిల్లీ గవర్నర్‌ను ఆదేశించింది. ఎన్నికలు జరగడంతో ఆప్ అభ్యర్థి ఢిల్లీ మేయర్ అయ్యాడు. మన ప్రధాని మోదీ, గుజరాత్ సీఎంగా ఉన్నపుడు గవర్నర్ల వ్యవస్థ గురించి, గంభీరమైన ఉపన్యాసాలు ఇచ్చారు. నాడు గుజరాత్ గవర్నర్‌గా పనిచేసిన కమల బేనివాల్ చర్యలను తప్పుబట్టారు. శాసనసభ ఆమోదించిన బిల్లులను ఆమోదించకుండా, తిరస్కరించకుండా ఆమె దగ్గరే పెట్టుకున్నదని రాష్ట్రపతికి ఫిర్యాదు చేశారు. ఇక గుజరాత్‌కు లోకాయుక్త నియామకం విషయంలో గవర్నర్ చర్యలకు వ్యతిరేకంగా ఏకంగా సుప్రీంకోర్టుకు వెళ్లారు. గవర్నర్ల ద్వారా కాంగ్రెస్, విపక్షాలు పాలిస్తున్న రాష్ట్రాల్లో రాజకీయాలు చేస్తుందని, రాష్ట్రాల హక్కులను హరిస్తుందని, సర్కారియా, పూంచ్, కమిషన్ల సిఫారసులు అమలు చేయడంలేదని విమర్శించారు. అదే మోదీ ఇప్పుడు బీజేపీ అధికారంలోకి రాగానే అదే గవర్నర్లను ఉపయోగించుకొని విపక్షం పాలిస్తున్న రాష్ట్రాల్లో రాజకీయాలు చేస్తున్నారు.విపక్షంలో ఉంటే ఒక తీరుగా, అధికారంలో ఉంటే మరో విధంగా వ్యవహరించడం బీజేపీకి పరిపాటిగా మారింది. తెలంగాణలో గవర్నర్, రాజ్‌భవన్ ద్వారా బీజేపీ చేస్తున్న రాజకీయం పరిశీలిద్దాం. యూనివర్సిటీల కామన్ రిక్రూట్‌మెంట్ బోర్డు బిల్లు సందేహాలు నివృత్తి చేసిన తర్వాత కూడా ఇప్పుడు గవర్నర్ తమిళిసై దగ్గర పెండింగ్‌లో ఉంది. ఇది ఒక వైపు అయితే, మరోవైపు యూనివర్సిటీల్లో అధ్యాపకుల నియామకాలు చేపట్టాలని రాష్ట్ర బీజేపీ నేతలు ఆందోళనలు చేస్తారు. బిల్లు ఆపేది గవర్నర్, ఆందోళన చేసేది బీజేపీ నాయకులు. అంటే కేంద్ర ప్రభుత్వమే బిల్లులను ఆపమని గవర్నర్‌కి చెప్పి ఆపించి, వారి నాయకులకేమో ఆందోళనలు చేయమని మరోవైపు చెప్తున్నదనే అనుమానం ఎవరికైనా వస్తుంది. అలాగే పేదలకు ఇండ్ల స్థలాలు పంచాలని బీజేపీ నేతలు ఆందోళనలు చేస్తుంటారు. ఆ సంబంధిత బిల్లు గవర్నర్ దగ్గర పెండింగ్‌లో ఉంటుంది. అంటే గవర్నర్ ద్వారా బిల్లులు ఆపించి, పెండింగ్‌లో ఉంచి వాళ్ల పార్టీతో ఆందోళనలు చేయించి, రాష్ట్ర ప్రభుత్వంపైన వ్యతిరేకత సృష్టించాలన్నది బీజేపీ కుట్రగా తెలుస్తుంది. సుస్థిరంగా ఉన్న ప్రభుత్వాన్ని అస్థిరపరచాలన్న రాజకీయ కుట్రలో భాగంగానే ఈ చర్యలను మనం గమనించాలి. ఇప్పటికైనా గవర్నర్ల ద్వారా, రాజ్‌భవన్ల ద్వారా రాజకీయం చేయడాన్ని బీజేపే నాయకత్వంలో ఉన్న కేంద్ర ప్రభుత్వం మానుకోవాలి. తెలంగాణ గవర్నర్ తమిళిసైకు రాజకీయాలపై మక్కువ ఉంటే నేరుగా రాజకీయాలు చేసుకోవచ్చును. కానీ, ప్రజల చేత ఎన్నుకోబడిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని, రాజకీయంగా అప్రతిష్ట పాలు చేయాలనుకోవడం దుర్మార్గం, అప్రజాస్వామికం, రాజ్యాంగ విరుద్ధం. దయచేసి ఇప్పటికైనా బీజేపీ నాయకురాలిగా కాకుండా గవర్నర్‌గా వ్యవహరించాలి. శాసనసభ ఆమోదించి పంపిన 10 బిల్లులను వెంటనే ఆమోదించి, మీ గౌరవాన్ని హుందాతనాన్ని నిలబెట్టుకొని తెలంగాణ ప్రజలకు మేలు చేయగలరని మనవి.

## నలిగిన పాదాలు!



రాలిన పూలన్నీ
ఒకప్పుడు వైభవంగా ఊరేగినవే
అనుభవాలే ఎవరికైనా
వేదాంతం నేర్పే గురువులు!
ప్రతి గాయమూ
ప్రయాణంలో భాగమే
చరిత్ర ఆనవాళ్ల కోసం
గాయాలనే ఎంచుకుంటుంది!
మట్టి అంటని పాదాలెప్పుడు
భూమిలో కూరుకుపోయిన రథచక్రాలే
అవెప్పటికీ సుఖం శిలువ మీద
చెదరని మరకల గుర్తులే!
గాయాలను లెక్కిస్తూపోతే
ప్రయాణాలు ఆగిపోతాయి
ఎదిగిన లోకాన్ని కొలవటానికి
ఎవరికైనా గాయాలే ప్రమాణం!
ఒక స్వప్నం ఫలించాలంటే
దుక్కి మాత్రమే దున్నితే సరిపోదు
దుఃఖాలన్నీ మోయాలి
నడిచే పాదాలకు ఉక్కును తాపాలి!
ఆవలి తీరం చేరాక
అలసిన పాదాలను మీటితే
జీవనకాలపు బడలిక
మాయమైపోవాలిజి
కళ్ళు వెలుతురు గోళాలై
మెరిసిపోవాలి!!
చివరగా మిగిలేదేమంటే
నలిగిన పాదాలే రేపు
జనం నాల్కల మీద
పద్య పాదాలై పరిమళిస్తాయి!!

**కోట్ల వెంకటేశ్వర రెడ్డి**

# ఓటు హక్కుతో ప్రైవేటు టీచర్లు సంఘటితం !



వీరికెలాంటి పారదర్శక నియామక విధానం వుండదు. ఏడాదిలో 10 నెలలకు మించి జీతాలుండవు. అవీ అన్ని సబ్జెక్టుల వారికీ ఒకే రకంగా వుండవు. పాఠశాలల్లో పాతికవేలు, కళాశాలల్లో యాభైవేలు జీతం తీసుకొనే "మహర్జాతకులు" పదిశాతం కూడా వుండరు. ప్రభుత్వ కాంట్రాక్టు టీచర్లు వీరి కంటే వందరెట్లు నయం. కొన్ని సబ్జెక్టుల టీచర్లకు మూడు నెలలకు మించి పని వుండదు, తర్వాత పిల్లల కోసం ఇల్లిల్లూ తిరగడమే వీరి పని. ఎప్పుడైనా తీసెయ్యవచ్చు. ఏ సెలవులూ వుండవు. ఇక ప్రశ్నించడమనేది ఊహకయినా అందని విషయం. కరోనా కాలంలో భిక్షమెత్తుకున్న వారూ ఉన్నారంటే వీరిదెంత దయనీయ స్థితో మనం అర్థం చేసుకోవచ్చు.శాసనమండలి ఎన్నికలు ముంగిట్లోకి వచ్చేశాయి. అనూహ్యంగా ఈ సారి ప్రైవేటు ఉపాధ్యాయులు వీటిలో కీలక పాత్ర పోషించబోతున్నారు. ఎన్నికలు జరుగుతున్న రెండు ఉపాధ్యాయ నియోజక వర్గాల్లో దాదాపు 35శాతం ఓట్లు వీరివే కావడం మన రాష్ట్ర చరిత్రలో ఇదే మొదటిసారి. దీన్ని మనందరం ఆహ్వానించి తీరాలి.

అలహాబాద్ హైకోర్టు తీర్పు అరకొరగానే అమలు

అలహాబాద్ హైకోర్టు 2006లో ప్రైవేటు టీచర్లకు ఓటుహక్కు కల్పించాక, జివో.ఎం.ఎస్.537 తేదీ 2006 సెప్టెంబర్ 28న ఎన్నికల కమిషన్ దీనికనుగుణంగా ఉత్తర్వులివ్వడంతో ఈ కొత్త శకం మొదలైన బాలారిష్టాలు దాటడం అంత సులభంగా ఏమీ జరగలేదు. గుర్తింపు పొందిన హైస్కూల్లో కనీసం 3ఏళ్ల సర్వీసు ఉండాలని, ఇపియఫ్ తప్పనిసరి అనీ, హెడ్‌మాస్టరు సంతకంపై సంబంధిత జిల్లా, ప్రాంతీయ అధికారి లేదా రిజిస్ట్రారు కౌంటరు సంతకం చెయ్యాలనీ ఎన్నికల కమిషన్ నిర్దేశించడంతో ఇప్పటికీ వీరి ఓటుహక్కు అరకొరగానే అమలవుతోంది. అసలు సమస్య ఏ వివరాలూ లేకపోవడం ప్రభుత్వం వద్ద ప్రైవేటు టీచర్ల ఖచ్చితమైన వివరాలు ఇంత సాంకేతిక విజ్ఞానం విస్తరించిన రోజుల్లో కూడా ఏవీ లేకపోవడం విద్యాశాఖ నిర్లక్ష్యానికి, చేతగానితనానికి గొప్ప నిదర్శనం ! దాదాపు 45 శాతం పాఠశాలల విద్యార్థులకు, 80 శాతం పైగా ఉన్నత, సాంకేతిక విద్యల విద్యార్థులకు విద్యనేర్పుతూ రాష్ట్ర విద్యారంగంలో ఒక గొప్ప పాత్ర పోషిస్తున్న ఈ టీచర్ల అధికారిక వివరాలు విద్యాశాఖ వద్ద లేకపోవడమేమిటి ?

జ్ఞానభూమి, డైస్ లాంటి అధికార పోర్టల్స్‌లో వున్న ప్రైవేటు టీచర్ల వివరాలన్నీ తప్పుల తడకలు. వీటిలో నిజంగా పనిచేస్తున్న వారు సగం మంది కూడా వుండరు. అంతా యాజమాన్యాల దయాదాక్షిణ్యం. ఇక ఇపియఫ్ 10శాతం టీచర్లకు కూడా అమల్లో లేదు. ఈ మధ్య జీతం 15వేలు దాటితే ఇపియఫ్ అవసరం లేదన్న కుతర్కాన్ని ముందుకు తేవడం మరీ విచిత్రం. నిజానికీ నిబంధన ఇపియస్ కాంట్రిబ్యూషన్‌కు సంబంధించింది. ఒకవేళ దీన్ని వర్తింపజేస్తే తమ బంధువుల కిద్దరికో, ముగ్గురికో చెల్లించి సరిపెడుతున్నారు. కొంతకాలం ఇంజనీరింగ్ కాలేజీలు ఈ విషయంలో మెరుగ్గా వుండేవి. ఇప్పుడవీ ప్రావిడెంటు ఫండుకు దూరంగా వుండిపొయ్యాయి. ఇక టీచర్లకు జీతాలు ఆన్‌లైన్‌లో చెల్లించరు. వీటికేమీ రికార్డులు వుండవు. చివరకు హాజరుపట్టికలో వుండే పేర్లకూ, పనిచేస్తున్న వారి పేర్లకూ, విద్యాశాఖ పోర్టల్స్‌లో వున్న పేర్లకూ ఏ పొంతనా వుండదు. ఈ తతంగమంతా విద్యాశాఖ కనుసన్నల్లోనే జరుగుతుండంతో పాపం ప్రైవేటు టీచర్లు ఏ అధికార రికార్డుల్లోలేని అనాథలుగా మిగులుతున్నారు. దీంతో వీరికి ఓటుహక్కు లభించడం అంతా యాజమాన్యాల కరుణా కటాక్షాల మీదా, విద్యాశాఖ అధికారుల్ని ప్రసన్నం చేసుకోవడం మీదా ఆధారపడి వుంటోంది.

ఓటుహక్కు కూడా యాజమాన్యాల దాక్షిణ్యమేనా ?నిజానికి ఒక ప్రైవేటు టీచరు స్వయంగా ఓటరుగా నమోదయ్యే అవకాశం ఏ మాత్రమూ లేదు. దీనికి యజమాని సంతకం లభించదు. విద్యాశాఖాధికారి దగ్గరికి వెళ్లే శక్తి అతనికి ఉండదు. అందువల్ల యజమానులు కోరుకున్న వారే ఓటర్లవుతారు. వారే దరఖాస్తులు సేకరించి, తమ "శక్తియుక్తులతో" సంతకాలు చేయించి ఓటర్లుగా నమోదుచేస్తారు ! ఇందులో టీచర్ల ప్రమేయం ఏమీ వుండదు. దీనివల్ల నిజమైన టీచర్లు తీవ్రంగా నష్టపోతున్నారు. మౌన ప్రేక్షకులుగా మిగిలిపోవాల్సి వస్తోంది. ఖచ్చితమైన రికార్డులు సర్వీసుతో సహా వుండివుంటే, వాటిని అధికారికంగా వెబ్‌సైట్‌లో బహిరంగ పరచి వుంట్కే వారంతా అర్హులైన ఓటర్లయివుండేవారు. ఒక హక్కుగా ఆ రికార్డుల్లోని టీచర్లందరూ ఓటర్లయ్యేవారు. ప్రభుత్వ టీచర్ల వివరాలు పక్కాగా వుండబట్టే నమోదు సమస్య వాళ్ళ చేతుల్ని దాటి పోవడం లేదు. ఓటరుగా నమోదు కావడం కూడా పరాధీనం కావడం ప్రైవేటు టీచర్ల విషయంలో పెద్ద విషాదం ! ఇక బోగస్ ఓటర్ల చేర్చడానికి కూడా ఈ రికార్డులు లేక పోవడమే కారణం. ఎన్నికల కమిషన్ కూడా ఉదారంగా ఏ రికార్డూ అవసరం లేదన్నట్టు, విద్యాశాఖాధికారి "సంతృప్తి" చెందితే చాలన్నట్టు, ఇపియఫ్ ఐచ్చికమంటూ సడలింపులు ఇచ్చాక అంతా అక్రమాల మయంగా మారింది. ఒకానొక స్కూల్లో 14 మంది టీచర్లు ఉంటే ఏకంగా 76 మంది ఓటర్ల జాబితాలోకి ఎక్కడం దీనికి పరాకాష్ట ! విద్యాశాఖాధికారులు అభ్యర్థుల చేతిలో కీలుబొమ్మలు, కాదంటే వారికి శంకరగిరి మాన్యాలు తప్పవు. అసలు వారి సంతకాలే లేకున్నా, ఫోర్జరీలు చేసినా మన ఎన్నికల కమిషన్ అన్నిటినీ చెల్లుబాటు చేస్తుంది ! ఫిర్యాదులు చేస్తే జిల్లా అధికారులు వాటిని బుట్టదాఖలు చేస్తారు. ప్రైవేటు టీచర్లకు ఎంతో గౌరవంతో న్యాయస్థానం కల్పించిన ఓటు హక్కును ఇలా బడా యజమానులు, రాజకీయపార్టీలూ కలిసి అపహాస్యం పాలు చేశాయి. మరీ విషాదమేమంటే ఈ ఫోర్జరీలు చేశారని ప్రైవేటు టీచర్లపై కేసులు నమోదు చెయ్యడం కూడా మొదలైంది. దీనికి తోడు ఓటరుగా నమోదయితే రేషన్‌కార్డు కూడా గల్లంతవుదన్న భయం కూడా జోడైంది! ఇలా ఓటు లభించడం అడుగడుగునా గండంగా మారింది. ఇక ఓటు హక్కును అభ్యర్థే "ప్రసాదించాక", యజమానులే కథ అంతా నడిపిస్తున్నాక.. వారిని కాదని ప్రైవేటు టీచర్లు ఎలా స్వేచ్ఛగా ఓటెయ్యగలుగుతారు? అసలా పోలింగ్ రోజు ఏ సెలవూ ఇవ్వకపోతేనో, ఏ ఆంక్షలో పెడితే నో ఏమవుతుంది? అలహాబాద్ హైకోర్టు తీర్పు గంగార్పణం అవుతుంది !

బండచాకిరీ – నిలువుదోపిడి

నిజానికి ప్రైవేటు టీచర్లు నష్టజాతకుల్లోకెల్లా నష్ట జాతకులు. వీరికెలాంటి పారదర్శక నియామక విధానం వుండదు. ఏడాదిలో 10 నెలలకు మించి జీతాలుండవు. అవీ అన్ని సబ్జెక్టుల వారికీ ఒకే రకంగా వుండవు. పాఠశాలల్లో పాతికవేలు, కళాశాలల్లో యాభైవేలు జీతం తీసుకొనే "మహర్జాతకులు" పదిశాతం కూడా వుండరు. ప్రభుత్వ కాంట్రాక్టు టీచర్లు వీరి కంటే వందరెట్లు నయం. కొన్ని సబ్జెక్టుల టీచర్లకు మూడు నెలలకు మించి పని వుండదు, తర్వాత పిల్లల కోసం ఇల్లిల్లూ తిరగడమే వీరి పని. ఎప్పుడైనా తీసెయ్యవచ్చు. ఏ సెలవులూ వుండవు. ఇక ప్రశ్నించడమనేది ఊహకయినా అందని విషయం. కరోనా కాలంలో భిక్షమెత్తుకున్న వారూ ఉన్నారంటే వీరిదెంత దయనీయ స్థితో మనం అర్థం చేసుకోవచ్చు. దాదాపు 2 లక్షలకు పైగా వున్నా, వీరి శ్రమతో 7000–8000 కోట్ల 'వ్యాపారం' జరుగుతున్నా, ఉన్నత మధ్యతరగతి వర్గాలతోపాటు ప్రభుత్వ ఉపాధ్యాయులు సైతం తమ పిల్లలందరినీ వీరి వద్దనే చదివిస్తున్నా ఎవ్వరూ పట్టించుకోని వర్గమిది. ఈ మధ్య ప్రైవేట్ కార్పొరేట్ యజమానులు రాజకీయాల్నీ శాసించడం మొదలయ్యాక ఓటర్లను చేర్చడం నుంచి, వారికి తాయిలాలు పంచడం దాకా వీరి విధుల్లో సహజభాగమై పోయింది. అన్నిటికీ మించి వారికెలాంటి సంఘం లేకపోవడం, వీరు సంఘటిత పడే ఏ అవకాశం లేకపోవడమూ వీరిని మరీ ఒంటరి వాళ్లని చేస్తోంది. ప్రైవేటు స్కూళ్ల ఫీజుల్లో 65 శాతం ఉపాధ్యాయుల జీతాలకు ఫియఫ్‌కు దక్కాలని జివో నెంబరు 1 చెపుతోంది. వీరి పేర్ల వివరాలు విద్యాశాఖకు ప్రతి సంవత్సరం అప్‌డేట్ చేసి అందించాలని నిబంధనలు చెపుతున్నాయి. ఇక ఇపియఫ్, ఇపియస్ అనేవి కార్మికులు పోరాడి సాధించుకొన్న హక్కులు. న్యాయంగా కార్మిక వర్గానికి వర్తించే హక్కులన్నీ చట్టం ప్రకారం వీరికీ వర్తించాలి. కానీ అన్నిటికీ వీరు మినహాయింపు కావడం ఆశ్చర్యమేస్తోంది.

పిడియఫ్ గొంతు తోడయ్యాక...

కానీ చరిత్ర ఎప్పుడూ ఒకేలా వుండదు. శాసనమండలిలో పిడియఫ్ ప్రవేశించాక వీరిని సంఘటిత పరచడానికి పలు ప్రయత్నాలు చేసింది. గుడివాడ, రాజమండ్రి, విజయవాడ, నెల్లూరు, ప్రకాశం, గుంటూరు, కర్నూలు లాంటి జిల్లాల్లో ప్రైవేటు టీచర్ల సంఘాలు ఏర్పడ్డాయి. వీటన్నిటినీ ఒక తాటి మీదకి తెచ్చేందుకు విజయవాడలో పెద్ద సమావేశం నిర్వహించాం. సామాజిక మాధ్యమాలూ దీనికి బాగా తోడ్పడ్డాయి. ఈ దశలో శాసనమండలిలో ప్రైవేటు టీచర్ల సమస్యలపై పిడియఫ్ 2018 ఏప్రిల్ 4న జరిపిన చర్చ ఒక గొప్ప మలుపు. దీంతో ప్రభుత్వం పరిష్కరించాల్సిన కొన్ని ఉమ్మడి డిమాండ్లు చట్టసభల్లో సుదీర్ఘ చర్చకు నోచుకు న్నాయి.

మొదటి అంశం– వీరికి ఒక గుర్తింపు కావాలి. వీరందరి వివరాలు అధికారికంగా ఆయాశాఖలు గుర్తించి వెబ్‌సైట్‌లో వుంచాలి. ప్రతి ప్రైవేటు ఉపాధ్యాయుడికీ, ఉద్యోగికీ ఒక గుర్తింపు కార్డును ప్రభుత్వమే ఇవ్వాలి. రెండు– వీరిని సామాజిక భద్రతా చట్రంలోకి తీసుకురావాలి. వీరి కోసం ప్రభుత్వ, యాజమాన్యాల వాటాలతో ఒక సంక్షేమ నిధిని ఏర్పాటు చెయ్యాలి. కష్టకాలం వచ్చినపుడు వారి నిధి ఆదుకునేలా వుండాలి. మూడు–హెల్త్‌కార్డులివ్వాలి. దీని ప్రీమియాన్ని యాజమాన్యాలు చెల్లించాలి. నాలుగు– ఇపియఫ్ తప్పని సరిచేసి ఎంప్లాయీస్ పెన్షన్ స్కీముకు దీన్ని అనుసంధానించాలి. దీని వల్ల కొంత పెన్షన్ కూడా లభిస్తుంది. అయిదు– జివో.యం.యస్.1 అమలు చేసి 65 శాతం ఆదాయాన్ని వీరి వేతనాలకు కెటాయించాలి. ఆరు– కార్మిక హక్కులన్నీ వీరికి వర్తింపజెయ్యాలి.

రోజులు మారుతున్నాయి

వీటిచుట్టూ మెల్లగానే అయినా, రాష్ట్ర స్థాయిలో కాకపోయినా గత కొంత కాలంగా ఎక్కడికక్కడ ప్రైవేటు టీచర్లు సంఘటిత పడసాగారు. స్థానిక సమస్యల్ని కూడా జోడించుకున్నారు. సామాజిక మాధ్యమాల్ని బాగా వాడుకోసాగారు. క్రమంగా వీరు ఏదొక మేరకు డిమాండ్ చేసే స్థితికి అక్కడక్కడా చేరుకున్నారు. మంచి టీచర్ల అవసరం కూడా పెరగడంతో వీరు గట్టిగా బేరసారాలు చేసే రోజులు కూడా వస్తున్నాయి. చీటికి మాటికి తీసెయ్యడం. వేధించడం కొంత మేరకయినా తగ్గుతోంది. కొన్ని మంచి యాజమాన్యాలు వీరికి తోడ్పాటునందించడం కూడా విశేషం. అయినా ఇదంతా తొలిదశలోనే వుందని మాత్రం మరిచిపోకూడదు. ప్రైవేటు టీచర్లుగా చేరే వారు ఎక్కువ మంది డియస్సీ కోసం ఎదురు చూస్తుంటారు. తమ బోధనానుభవంతో మంచి ర్యాంకులు సాధిస్తారు కూడా. కానీ ప్రస్తుత ప్రభుత్వం వేలాది పోస్టుల్ని రద్దుచేసి, బడుల్ని విలీనం చేసి డియస్సీకి మంగళం పాడడం వీరి పాలిట అశనిపాతంగా మారింది.

చిన్న స్కూళ్లు సతమతం

దీనికి తోడు రాష్ట్రప్రభుత్వం యాజమాన్యాలపై వేధింపులకూ పూనుకుంది. ఫీజు రీయంబర్స్‌మెంట్‌కు కోతలు పెట్టింది. దాన్ని అమ్మల ఖాతోల్లో వేస్తోంది. గుర్తింపు రెన్యువల్ గడువును బాగా తగ్గించింది. ఫైర్ సర్టిఫికేట్ల కోసం లక్షలాది సొమ్ము ఖర్చు చెయ్యాల్సిన దుస్థితిని తెచ్చింది. కరోనాతో ప్రైవేటు విద్యాసంస్థలు చిన్న చిన్నవన్నీ నీరసపడిపొయ్యాయి. కార్పొరేట్ సంస్థలు మాత్రం కళ కళ లాడుతున్నాయి. ప్రైవేటు విద్య పట్ల, విద్యాసంస్థల మంజూరు పట్ల, వాటి సమస్య పట్ల ప్రభుత్వానికి కనీస బాధ్యత లేకపోడం బాధాకరం. ఇంతటి విస్తృత కీలక వ్యవస్థను మార్కెట్‌కు వదిలేసి ఏ రక్షణా కల్పించకుండా చోద్యం చూస్తుండటం సమస్యల్లోకెల్లా పెద్దసమస్య. ఫలితంగా వీటిలోని టీచర్లు కూడా వీధిన పడుతున్నారు.

కొత్త చరిత్రకు శ్రీకారం

ఇప్పుడు ప్రైవేటు టీచర్లను ఓటర్ల జాబితాలోకి యాజమాన్యాలు పోటా పోటీగా చేర్చాయి. మరి వీరి స్థితిగతులపై పెద్ద చర్చ ఇప్పుడైనా జరగాలి గదా ! కొన్ని డిమాండ్లు స్పష్టంగా ముందుకు రావాలి కదా ! అభ్యర్థులందరూ ఒకరికి మించిన హామీలు ఒకరు ఇవ్వాలి కదా! కానీ ఆ ధోరణి ఏమీ కన్పించడం లేదు. పాలక పార్టీనే ఈ ఎన్నికల్ని కబ్జా చేసి, నానా తప్పుడు చేష్టలకూ పాల్పడి, బడా యజమానుల్ని టీచర్ల ఎమ్మెల్సీలుగా పోటీపెట్టి "ఓ ప్రైవేటు టీచర్లలారా ! మీరంతా మా పల్లకీ మొయ్యండి ! మమ్ముల్ని అందలాలు లెక్కించండి" అంటోంది. ప్రలోభాలు పెడుతోంది. తాయిలాలు పంచుతోంది.మరి ఓటు హక్కుతో నైనా ప్రైవేటు టీచర్లు ఒకతాటిపైకి వస్తారా? ఇప్పుడైనా వీరి స్థితిగతులు బలంగా చర్చ కొస్తాయా? ఇన్నాళ్లూ వీరిని అణచి పెట్టిన వారే వీరి ఓట్లతో అందలా లెక్కాలా? వీరిని నడిపించగల, వీరి గొంతు విన్పించగల, వీరిని సంఘటితం చెయ్యగల సహజమిత్రుల్ని వీరు ఎన్నుకొంటారా?ఈ ప్రశ్నలకు "మేమేమీ అమాయకులం కాదు"అనే సమాధానం ఈ ఎన్నికల్లో విన్పించే సూచనలు మొదటిసారిగా స్పష్టంగా కన్పిస్తున్నాయి. ఇది శుభ పరిణామం ! కొత్త చరిత్రకు శ్రీకారం !

## ఆడ పడుచులను అన్నలా ఆదుకుంటా: అమీన్ భాయ్...



రాజమహేంద్రవరం: ప్రజాపాలన ప్రతినిధి:ఇటీవల అనారోగ్యం వల్ల భర్త చనిపోవడంతో 'కుటుంబ పోషణ కష్టం కావటంతో అప్పులు తీర్చడానికి ఎటువంటి ఆధారం లేక పిల్లల్ని కూడా సాకలేక తల్లితండ్రులు లేని ఓ అభాగ్యూరాలు అతి భయంకరమైన వ్యాధితో బాధపడుతున్న ఆ మహిళ,దీనగాధ తెలుసుకున్న ప్రముఖ పారిశ్రామికవేత్త నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్' స్టేట్ జాయింట్ సెక్రటరీ మరియు రిపబ్లికన్ పార్టీ అఫ్ ఇండియా (అంబేద్కర్) పార్టీ రాష్ట్ర ముస్లిం మైనారిటీ అధ్యక్షుడు అమీన్ భాయ్ ఆమెకు 25 వేలు రూపాయలు చెక్ ద్వార అందించారు.మరియు నిత్యావసరాల సరుకులు' కొత్త బట్టలు అందించారు.ఈ సందర్బంగా ఆమీన్ భాయ్ మాట్లాడుతూ రాష్ట్రం లో ప్రతి ఆడ పడుచుకు అన్న గా ఉంటాను అని ఆడపిల్ల' జీవితం పుట్టిన బిడ్డ నుండి చనిపోయే వరకు అనేక రూపాల్లో కష్టపడుతున్నరు అని,తల్లి, చెల్లి,అక్క, భార్య, ప్రియురాలు, ఇలా అనేక రూపాల్లో ప్రతి మగాడి జీవితంలో సహాయ సహకరలు అందిస్తూ, మగాళ్ళ అభివృద్ధికి తోడ్పాటు అందిస్తున్నారు, అనాటి నుండి నేటి వరకు స్త్రీలేని జీవితం ఉహించడమె కష్టము, ఇల్లు, ఉద్యోగం, వ్యాపారం మొదలైన రంగాల్లో కుడా దూసుకుపోతున్న మహిళలు అందరికి అభినందనలు. మరియ మహిళ దినోత్సవ శుభాకాంక్షలు,ప్రతి ఒక్కరూ మానవత హృదయంతో కష్టంలో ఉన్న వారిని ఆదుకొవలని విప్తీ చేసారు.కుల,మాత,ప్రాంత భేదాలు లేకుండ అందరు లేని వారి కోసం ఎంతో కొంత పేదవారిని ఆదుకొవలని పిలుపునిచ్చారు.అలాగే రానున్న రోజుల్లో ఒక చారిటబుల్ ట్రస్ట్' ప్రారంభం అవుతుంది అని.మరిన్ని సేవ కార్యక్రమాలు జరుగుతాయి అన్నారు,అమీన్ భాయ్.

## జనసేన పిలుస్తోంది.. కదలిరా! జన సైన్యమై నువ్వు తరలిరా!



జి.కొండూరు:మార్చి 05:(ప్రజా పాలన న్యూస్) :మైలవరం నియోజవర్గ జనసేన పార్టీ ఇంచార్జ అక్కల రామ్మోహన్ రావు (గాంధీ)''జనసేన పిలుస్తుంది కదలిరా! జన సైన్యమై నువ్వు తరలిరా!" అంటూ ఒక పత్రిక ప్రకటన ద్వారా తెలియ చేశారు.ఈ నేల మార్చి 14వ తారీఖున మచిలీపట్నంలో జనసేన పార్టీ ఆవిర్భావ సభ సందర్భంగా ఏర్పాట్లకు పూజా కార్యక్రమం చేసి పనులు ప్రారంభించినట్లు గాంధీ తెలిపారు. పరిపాలనలో మార్పు రావాలంటే జనసేన పార్టీ అధికారంలోకి రావాలని,జనసేన పార్టీ ప్రజల పార్టీ అన్నారు.జనసేన పార్టీ ఆవిర్భావ జరిగే సభకు అత్యధిక మంది జన సైనికులు,వీర మహిళలు,పాల్గొవాలని జనసేన పార్టీ ఇంచార్జ అక్కల రామ్మోహన్ రావు(గాంధీ) పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు,వీర మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

## గడప,గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా 20335 గడపలను సందర్శించిన ఎమ్మెల్యే వసంత



జి.కొండూరు :మార్చి 05:(ప్రజా పాలన న్యూస్):మైలవరం నియోజకవర్గ శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణ ప్రసాద్ మైలవరం నియోజవర్గంలో 17 సచివాలయాల పరిధిలో గడప,గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం పూర్తి చేశారు. నరుకుళ్లపాడు,చెరువుమాధవరం, పుల్లూరు-2 కాచవరం, కుదప,మైలవరం-2, కట్టుబడిపాలెం, దాములూరు, గడ్డమణుగు, ఇబ్రహీంపట్నం-1,అన్నేరావుపేట, రుద్రవరం, చంద్రాల, కూనపరాజుపర్వ-2, మద్దులపర్వ సచివాలయాల పరిధిలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం పూర్తి అవ్వగా, కవులూరులోని రెండు సచిలయాల పరిధిలో ఈ కార్యక్రమం ముగిసింది.గడప,గడపకు మన ప్రభుత్వం లో భాగంగా 53 రోజుల పాటు 20335 గడపలను ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణ ప్రసాద్ సందర్శించారు.సచివాలయ, వాలంటీర్ వ్యవస్థతో పాలనలో విప్లవాత్మక మార్పును ప్రవేశపెట్టిన ముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డి కృషి కారణంగా నేడు పేదప్రజలు, రైతులు అందరూ సంతోషంగా ఉన్నారని,అలాగే అన్ని చోట్లా సంక్షేమ పథకాల అమలు జరిగే విధానంతో మెజారిటీ ప్రజలు సంతృప్తి వున్నారని ఎమ్మెల్యే వసంత హర్షం వ్యక్తం చేశారు.

## ఫణిదం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రసవాలు సంఖ్య పెంచాలి: పల్నాడు జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి



పల్నాడు జిల్లా . నరసరావుపేట. మార్చి 5 ( ప్రజా పాలన ప్రతినిధి): సత్తెనపల్లి డివిజన్ ఫణిదం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రసవాలు సంఖ్య గణనీయంగా పెంచాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ శివ శంకర్ లో తేటి సంబంధిత ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అధికారులను ఆదేశించారు. రానున్న రోజులలో నేషనల్ క్వాలిటీ ఎస్యురెన్స్ సర్టిఫికేట్ మంజూరు కై సంబంధిత బృందాలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో పర్యటించ నున్న నేపథ్యంలో జిల్లా కలెక్టర్ శివ శంకర్ లో తేటి ఆదివారం ఫణిదం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనకి చేశారు. ఈ సందర్భంగా ఆయన ఔట్ పేషెంట్లు, ఇన్ పేషెంట్లు మరియు సిబ్బంది వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రసవాల సంఖ్య తగ్గుదలకు కారణాలను అడిగి తెలుసుకున్నారు. దీనిపై సంబంధిత డాక్టర్ వివరిస్తూ 24 గంటలు పనిచేసే విధంగా ఆయాల కొరత ఉన్నదని తెలిపారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ఎన్ని సబ్ సెంటర్లు ఉన్నాయి వివరాలు సేకరించారు. ఆరోగ్య కేంద్రంలో మౌలిక వసతులను క్షుణ్ణంగా పరిశీలించి తగు సూచనలు సలహాలు అందజేశారు. మిషన్ శోభకృత్ కార్యక్రమం కింద అవసరమైన చర్యలు తీసుకొని శిధిలా వస్థలో ఉన్న భవనాలను తొలగించాలని సూచించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిర్వహణ మరియు మౌలిక వసతులు బాగున్నాయని ప్రశంసించారు. అనంతరం ఆపరేషన్ థియేటర్ ను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్ర అధికారి డాక్టర్ కవిత, సెంటర్ హెల్త్ ఆఫీసర్ సీతారామమ్మ, పబ్లిక్ హెల్త్ నర్స్ మీనాక్షమ్మ తదితరులు పాల్గొన్నారు.

## శైవ క్షేత్రమైన త్రికోటేశ్వర స్వామిని దర్శించుకున్న పల్నాడు జిల్లా జాయింట్ కలెక్టర్ శ్యాం ప్రసాద్ దంపతులు



పల్నాడు జిల్లా .నరసరావుపేట. మార్చి 5 (ప్రజా పాలన ప్రతినిధి): కోటప్పకొండ లోని త్రికోటేశ్వర స్వామి ని దర్శించుకున్న పల్నాడు జిల్లా జాయింట్ కలెక్టర్ శ్యాంప్రసాద్ దంపతులు. ఆదివారం ఉదయం పల్నాడు జిల్లా జాయింట్ కలెక్టర్ ఏ. శ్యాం ప్రసాద్ నరసరావుపేట ఎలమంద గ్రామ వద్ద వెలిసి ఉన్న మహిమాన్విత శైవ క్షేత్రమైన త్రికోటేశ్వర స్వామిని కుటుంబ సమేతంగా దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం త్రికూటాలు భావించే మూడు శిఖరాలు అయిన బ్రహ్మ ,విష్ణు, రుద్ర రూపాలుగా భావించే మూడు కొండలను ఆదివారం ఆటవిడుపుగా కాలినడకన చేరుకొని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు..

## ఉచిత కంటి వైద్య శిబిరమును ప్రారంభించిన ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి



పల్నాడు జిల్లా. నరసరావుపేట. మార్చి 5 (ప్రజా పాలన ప్రతినిధి): డాక్టర్ రాధా సుందర మెమోరియల్ మెడికల్ ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో రామిరెడ్డి పేట లోని రాధా సుందర్ కళ్యాణ వేదిక నందు ఉచిత కంటి వైద్య శిబిరంను ప్రారంభించిన ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి . ఈ కార్యక్రమంలో డాబీగోపాల కృష్ణ ,కె.పి రంగారావు ,పుడ చైర్మన్ మిట్టపల్లి రమేష్ ,ఎంపీపీ మారబోయిన శ్రీనివాసరావు ,ముదిరాజ్ కార్పొరేషన్ డైరెక్టర్ స్వామి ,మరియు ప్రముఖ కంటి వైద్య డాక్టర్లు పాల్గొన్నారు.

## కేశవరెడ్డి ఇనిస్ట్యూట్‌లో చదువుకున్న విద్యార్థిని విద్యార్థులకు మంచి భవిష్యత్తు ఉంటుంది..

**నరసరావుపేట ఎమ్మెల్యే డా. గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి**



పల్నాడు జిల్లా. నరసరావుపేట . మార్చి 5 (ప్రజా పాలన ప్రతినిధి): ప్రకాశం జిల్లా దర్శి పట్టణంలో గౌతమి గ్లామర్ స్కూల్ మరియు పిఆర్ కె ఆర్ జూనియర్ కాలేజ్ 13వ వార్షికోత్సవం కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డికి విద్యార్థిని విద్యార్థులు హృదయపూర్వక స్వాగతసుమాంజలి తెలిపారు.ప్రకాశం జిల్లా దర్శి పట్టణంలో గౌతమి గ్లామర్ స్కూల్ మరియు పిఆర్ కె ఆర్ జూనియర్ కాలేజ్ 13వ వార్షికోత్సవం కార్యక్రమంలో పాల్గొన్న గౌరవ శాసనసభ్యులు డా. గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి , ప్రకాశం జిల్లా జడ్పీ చైర్మన్ బూచేపల్లి వెంకాయమ్మ, దర్శి మాజీ గౌరవ శాసనసభ్యులు బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి విద్యార్థులతో మాట్లాడుతూ కేశవరెడ్డి ఇన్స్టిట్యూషన్స్ దర్శి పట్టణంలోనే విద్యాభ్యాసానికి ఒక మంచి పునాదిగా ఇక్కడ చదువుకున్న విద్యార్థిని విద్యార్థులు ఒక మంచి భవిష్యత్తుతో ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ, ఇక్కడ చదువుకున్న పిల్లలందరూ ఒక మంచి లక్ష్యం ఎంచుకునే విధంగా ఐఏఎస్, ఐపీఎస్, డాక్టర్, దేశానికి మరింత సేవలు చేసే విధంగా తీర్చిదిద్దాలని తల్లిదండ్రులు ఆశయాన్ని నెరవేంచే విధంగా ఒక లక్ష్యం ఎంచుకోవాలని విద్యార్థిని విద్యార్థులకు తెలిపారు. రాత్రి 11:30 గంటలైనా ఏమాత్రం కూడా అలసిపోకుండా, ఒక మంచి జోషుతో ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి రాక కోసం విద్యార్థిని విద్యార్థులు ఎదురు చూడటం మరియు పూల వర్షంతో స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో నరసరావుపేట మండలం ఎంపీపీ మోరబోయిన శ్రీనివాసరావు, విక్టరీ కాలేజ్ డైరెక్టర్ వద్దుల సుబ్బారెడ్డి , రాధా , మోర సాంబిరెడ్డి తదితరులు పాల్గొన్నారు..

## స్టూడెంట్స్ కి కౌన్సిలింగ్ నిర్వహించిన పెద్దాపురం డి.ఎస్.పి సుంకర మురళీ మోహన్



జగ్గంపేట ప్రజా పాలన ప్రతినిధి.:కాకినాడ జిల్లా ఎస్.పి. శ్రీ ఎం. రవీంద్రనాథ్ బాబు ఐపీఎస్ ఆదేశాల మేరకు, కాకినాడ అడిషనల్ ఎస్.పి. శ్రీ పి. శ్రీనివాస్ సూచనల మేరకు పెద్దాపురం డి.ఎస్.పి మురళీ మోహన్ ఆధ్వర్యంలో ఆదిత్య, ప్రగతి ఇంజనీరింగ్ కాలేజీల లో చదువుతూ గండేపల్లి మండలం సూరంపాలెం గ్రామములో 19 హాస్టల్స్ లను తనిఖీ చేసి స్టూడెంట్స్ కు కౌన్సిలింగ్ చేయడమైనది. పెద్దాపురం డి.ఎస్.పి తల్లిదండ్రులు పిల్లల పై ఎన్నో ఆశలు పెట్టుకొని, వ్యయ ప్రయాసలకోర్చి మిమ్ములను ఇక్కడ చదివిస్తున్నారని, దానిని దృష్టి లో పెట్టుకుని మీరంతా కష్ట పడి చదువుకుని మీ తల్లిదండ్రులకు, కాలేజీకి మంచి పేరు తీసుకు రావాలని, స్టూడెంట్స్ ఎవరూ మాదక ద్రవ్యాల జోలికి వెళ్ళవద్దని, కొంతమంది స్టూడెంట్స్ గంజాయి, మత్తు పదార్థాలకు అలవాటు పడి తమ జీవితాలను నాశనం చేసుకున్నారని, చెడు దోవ పట్టకుండా సక్రమమైన దారిలో నడిచి బాగా చదువుకోవాలని, కాలేజి ల వద్ద గాని బయట గాని అసాంఘిక కార్యకలాపాలకు సంబంధించిన సమాచారం ఉంటే పెద్దాపురం డి.ఎస్.పి 9490760768, %జ×% జగ్గంపేట 9440796529, గండేపల్లి 9440904841, గాని ఎస్ ఈ బి టోల్ ఫ్రీ నెంబర్ 14500 లకు సమాచారం ఇవ్వాలని ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని, స్టూడెంట్స్ కు కౌన్సిలింగ్ ఇవ్వడమైనది. ఈ కార్యక్రమం లో పెద్దాపురం ఇన్ ఛార్జ్ డి.ఎస్.పి సుంకర మురళీ మోహన్, జగ్గంపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ బి. సూర్య అప్పారావు, పెద్దాపురం ఇన్స్పెక్టర్ ఎస్.కె అబ్దుల్ నభి, గండేపల్లి ఎస్సై వై. గణేష్ కుమార్, జగ్గంపేట ఎస్సై సిహెచ్.విద్యా సాగర్, కిర్లంపూడి ఎస్సై టి.రఘునాథ రావు, మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా మిల్లెట్ మానియా కార్యక్రమం



పల్నాడు జిల్లా. నరసరావుపేట. మార్చి 5 (ప్రజా పాలన ప్రతినిధి): ప్రపంచ చిరుధాన్యాల సంవత్సరం గా పురస్కరించుకొని హిందూ స్కూల్ నందు MILLET MANIA-2023 విద్యార్థినీ విద్యార్థులను వచ్చే ఘనంగా నిర్వహించడం జరిగింది. విద్యార్థులు వారే స్వయంగా వివిధ రకాలైన చిరుధాన్యాలతో కూడిన వంటకాలను తయారుచేసి దాదాపు 50 స్టాల్స్ వరకు ప్రదర్శించడం మరియు అమ్మటం జరిగింది. ఈ సందర్భంగా ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా జాయింట్ కలెక్టర్ శ్యాం ప్రసాద్ మరియు వారి సతీమణి శ్రీమతి భాగ్యలక్ష్మి, పల్నాడు జిల్లా కలెక్టర్ వారి సతీమణి లక్ష్మి, ఈ ప్రదర్శనలో పాల్గొని విద్యార్థినీ విద్యార్థులు తయారుచేసిన చిరుధాన్యాల వంటకాలను పరిశీలించి రుచి చూసి విద్యార్థినీ విద్యార్థులను అభినందించారు. ఈ సంవత్సరం భారత ప్రధాని నరేంద్ర మోడీ ఈ సంవత్సరం ప్రపంచ చిరుధాన్యాల సంవత్సరముగా ప్రకటించడమే ఈ ప్రదర్శనకు కారణమని హిందూ స్కూల్ డైరెక్టర్ పివి రావు గారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ కౌన్సిలర్ పురుషోత్తం, హెల్త్ సూత్ర సీఈవో శివ సాయి కృష్ణ భరద్వాజ్, స్కూల్ ప్రిన్సిపల్ మానస, స్కూల్ డైరెక్టర్ శివప్రియ, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## టిడిపి ప్రభుత్వం వస్తే జర్నలిస్టులకు, ప్రజా సంఘాల నాయకులకు పక్కా గృహాలు, పెన్షన్ అందిస్తాం



పల్నాడు జిల్లా .నరసరావుపేట. మార్చి 5 (ప్రజా పాలన ప్రతినిధి): రానున్నది తెలుగుదేశం ప్రభుత్వం అని మా తెలుగుదేశం ప్రభుత్వంలో జర్నలిస్టులు కు ప్రజా సంఘాల నాయకులకు పక్కా ఇల్లు నిర్మిస్తామని వారిని ఆదుకుంటామని జర్నలిస్టులకు పెన్షన్ సౌకర్యం ఏర్పాటు చేస్తామని నరసరావుపేట తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు అన్నారు. ఆదివారం నరసరావుపేట నియోజకవర్గ టీడీపీ ఇన్-ఛార్జ్ డా.చదలవాడ అరవింద బాబు నరసరావుపేట పట్టణంలో మోర్ సెంటర్ లో పర్యటించారు.ప్రజలతో కలిసి టీ తాగుతూ వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు.నరసరావుపేట ప్రజలు వారి బాధలను డా.చదలవాడకు వివరిస్తూ....వైసీపీ ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచి నిత్యవసర వస్తు ధరలను నిత్యం పెంచుతూ ధరలు ఆకాశమంటుతున్నాయని,ఏమి కొనేటట్టు లేదని ఏమి తినేటట్టు లేదని ఆవేదన వ్యక్తం చేశారు.ఇన్పుట్ సబ్సిడీలను ఎత్తివేసి,పంటలకు గిట్టుబాటు ధరలు అందించకుండా జగన్ రైతులను దగా చేశారని,రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలను జగన్ ప్రభుత్వం మోసం చేసిందని మండిపడ్డారు.జగన్ పాలన ల్యాండ్,సాండ్,మైన్,వైన్ మాఫియా,హంతకులకు స్వర్ణ యుగంగా మారిందన్నారు.ఆంధ్ర రాష్ట్రంలో గాడి తప్పిన ప్రజాస్వామ్యాన్ని చంద్రబాబు నాయుడు సరి చేయగలరని ప్రజాస్వామ్య బద్ద పాలన కోసం రాష్ట్రంలో 2024 చంద్రబాబును,నరసరావుపేట నియోజకవర్గంలో డా.చదలవాడ అరవింద బాబును గెలిపించుకుంటామని ప్రజలు డా.చదలవాడకు తెలిపారు.

## ఆడపిల్లలపై విపక్షత చూపొద్దు... వారిని చదివించి మంచి భవిష్యత్తు ఇచ్చి తీర్చిదిద్దాం: పల్నాడు జిల్లా కలెక్టర్ శివ శంకర్ లోతేటి



పల్నాడు జిల్లా. నరసరావుపేట. మార్చి 5. (ప్రజా పాలన ప్రతినిధి): మార్చి 8, 2023 ఇంటర్నేషనల్ ఉమెన్స్ డే ను పురస్కరించుకొని ఆదివారం నరసరావుపేట పట్టణ పరిధిలో, జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి కార్యాలయము నుండి శ్రీయుత లో తోటి శివశంకర్, ఐఏఎస్, కలెక్టర్ మరియు జిల్లా మెజిస్ట్రేట్ ఆధ్వర్యంలో సైకిల్ ర్యాలీని నిర్వహించడం జరిగినది. సదరు ర్యాలీని జిల్లా కలెక్టర్ పచ్చజెండా ఊపి ర్యాలీని ప్రారంభించినారు. సదరు కార్యక్రమం పై కలెక్టర్ శివశంకర్ లో తే టి మాట్లాడుతూ స్త్రీ లేనిదే సృష్టి లేదు కాబట్టి స్త్రీలను గౌరవించాలి, ఆడపిల్లలని వివక్షత చూపవద్దు, వారిని చదువుకొని మంచి భవిష్యత్తును నిర్ణయించుకునే విధముగా తయారు చేయటం మనందరి బాధ్యత.. ఆడపిల్లలందరూ శారీరకముగా మరియు మానసికంగా దృఢంగా ఉండాలని సూచించినారు. సదరు కార్యక్రమంలో డాక్టర్ జి శోభారాణి, DMHO, మాట్లాడుతూ ఆడపిల్లలందరూ చదువుకుంటున్న రోజుల నుంచే మానసిక ఆరోగ్యం, పెంపొందించుకొని, ధృడ నిశ్చయంతో తమ ఆశయాలను నెరవేర్చుకోవాలని తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ గీతాంజలి, DIO, డాక్టర్ పద్మావతి, DLO, రత్నాకర్, DMO, ఒన్నురుబాషా, DPO, ఖాజావలి, DEMOi/c, పట్టణ ఆరోగ్య కేంద్ర సిబ్బంది మరియు పట్టణ మున్సిపల్ హై స్కూల్ ఉపాధ్యాయులు మరియు పిల్లలు పాల్గొన్నారు.

# రేపటి మహిళ



'పట్టు విడువకుండా చేసే ప్రయత్నం... చివరికి విజయాన్ని చేకూర్చుతుంది. దీన్ని ఒక్క రోజులో సాధించలేం' అంటారు స్వామి వివేకానంద. ఒక్క విజయం కోసం అనేక ప్రయత్నాలు. అనేక అవమానాలు. అనేక ఎత్తుపల్లాలు. ఎన్నో జారుడుమెట్లు. హక్కుల కోసం, హింసలేని ప్రపంచం కోసం, లింగ సమానత్వం కోసం, సమాన హక్కులు-సమాన అవకాశాల కోసం, సమాన విద్య కోసం, శాస్త్ర సాంకేతిక రంగాల్లో ముందడుగు కోసం, సాధికారత కోసం, హింస నిర్మూలన కోసం, భద్రమైన భవిష్యత్ కోసం, తరతరాల అణచివేత బంధనాలను తెంచుకోవడం కోసం సాగించే ప్రయత్నంలో ఒక్కో అడుగు ఒక్కో మజిలీ. ఇది అలుపెరుగని ప్రయాణం. నిరంతర ప్రయత్నం. ఎన్నో మజిలీల గమ్యం. మార్చి 8న 'అంతర్జాతీయ మహిళా దినోత్సవం' విజయం.'ఆధునిక మహిళ చరిత్రను పునర్లిఖిస్తుంది' అంటారు గురజాడ. నేటి మహిళ అన్ని రంగాల్లోనూ తన సత్తా చాటుతోంది. ఆకాశమే హద్దుగా రెక్కలు విప్పుతోంది. అవకాశం ఇవ్వాలేగానీ తాము ఎవ్వరికీ తీసిపోమని, కృషిలో, మేధస్సులో అగ్రగామిగా నిలుస్తామని ప్రకటిస్తోంది. ఎన్ని ఒడిదుడుకులు ఎదురైనా ముందుకు సాగుతామని ఆత్మవిశ్వాసంతో అడుగులు వేస్తోంది. కుటుంబంలో వారి పాత్ర ఎంత కీలకమైనదో... సమాజంలోనూ అంతే కీలకం. ఇప్పుడు వారు అడుగుపెట్టని రంగమంటూ లేదు. ప్రపంచంలో సగభాగంగా వున్న మహిళలకు సమాన ప్రాతినిధ్యం లేకుండా ఏ రంగమూ పురోగమించలేదు. 'సిపాయినై తుపాకీ చేతపట్టి/ దేశరక్షణకు సమిధను కావాలని వుంది/ ఆకాశంలోని నక్షత్రాలను నేలకు దింపి/ చీకటి బతుకుల్లో వెలుగులు నింపాలని వుంది' అంటారు డాక్టర్ వాసా ప్రభావతి. దశాబ్దాల క్రితమే ఉన్నత చదువులు చదివి, అత్యున్నత పదవుల నలంకరించిన చరిత్ర మన మహిళామణులది. వంటగదిలో గరిట తిప్పడమే కాదు... సిపాయిగా తుపాకినీ ఎక్కుపెడుతున్నది నేటి మహిళ. అయినా... ఆచరణలో ఎన్నో అడ్డంకులు. కనబడని అంకుశాలు. ఆంక్షల సంకెళ్లు. ఈ హద్దులు వారి ప్రగతికి గుదిబండలుగా మారుతున్నాయి. వైకుంఠపాళి ఆటలో నిచ్చెన మెట్లవుతున్నాయి. నాటి సతీసహగమనం నుంచి నేటి గృహ హింస, లైంగిక దాడుల వరకూ అన్ని అవరోధాలను దాటుకుంటూ నేటి మహిళ పురోగమిస్తూనే వుంది.

వందేళ్లు పడుతుందట!

'యత్ర నార్యస్తు పూజ్యంతే రమంతే తత్ర దేవతా' అని చెప్పే ఈ దేశంలో... స్త్రీలను దేవతలను చేయకపోయినా, మనిషిగా ఆమె హక్కులను, స్వేచ్ఛను, వ్యక్తిత్వాన్ని గౌరవించే ప్రతి ఒక్కరికీ



'మహిళా దినోత్సవ శుభాకాంక్షలు'. భార్య తనతో సమానమని, తనకూ స్వేచ్ఛా స్వాతంత్ర్యాలున్నాయని గుర్తించే ప్రతి పురుషునికీ ఇది చెందుతుంది. 'స్త్రీని వంటింటి పనిముట్టుగా పరిగణించడం, భారతనారిని నేనని స్త్రీ భావదాస్యంలో పడి ఉండటం, వలపుల రాణిగా, చిలుక పల్కుల చక్కెర పిండి బొమ్మగా, అలికుల వేణిగా స్త్రీని పొగిడి, ఆకాశంలో ఊయల గట్టి ఊగిస్తున్నాడీ పురుషుడు ఎన్నో యుగాల నుండి' అంటూ గుర్రం జాషువా స్త్రీకి జరుగుతున్న అన్యాయాన్ని బట్టబయలు చేస్తాడు. వాస్తవానికి స్త్రీ-పురుషుల మధ్య కొనసాగుతోన్న ఎక్కువ తక్కువల్లో అప్పటికీ ఇప్పటికీ పెద్ద మార్పేమీ లేదు. స్త్రీ-పురుష సమానత్వం ఏర్పడాలంటే వందేళ్లు పడుతుందని డబ్ల్యూఈఎఫ్ నివేదిక చెబుతోంది. ఉద్యోగాల్లో సమానత్వం రావాలంటే మహిళలు 217 ఏళ్లు ఎదురుచూడాలట. ఐరాస నివేదిక ప్రకారం.. భారత్‌లోని స్టెమ్ నిపుణుల్లో కేవలం 14 శాతం మాత్రమే మహిళలు వుంటే, వైజ్ఞానిక పరిశోధనా రంగంలో ప్రపంచ వ్యాపితంగా మహిళలు 30 శాతం కంటే తక్కువగా ఉన్నారు. ఇస్రో వంటి ప్రతిష్టాత్మక సంస్థలో కూడా మహిళలు 8 శాతానికి మించి లేరు. పురస్కారాలు, ప్రోత్సాహాల విషయంలో కూడా మహిళల పట్ల చిన్నచూపే. సైన్స్ నోబెల్ బహుమతి గెలుచుకున్నవారిలో పట్టుమని 20మంది కూడా మహిళలు లేరు. స్త్రీ-పురుషుల మధ్య సమానత్వం 2030 నాటికి సాధించాలనే లక్ష్యాన్ని భారత్ చేరుకునే అవకాశంలేదని ఐరాస మహిళల విభాగం 'యూఎన్ విమెన్' తాజా అంచనా. పరిస్థితులు ఇప్పటిలాగే కొనసాగితే మహిళలకు వ్యతిరేకంగా చట్టాల్లో కనిపిస్తున్న వివక్షను తొలగించడానికి, సమానత్వాన్ని సాధించడానికి 268 ఏళ్లు పడుతుందని 'యూఎన్ విమెన్' తాజా నివేదిక వెల్లడించింది.

శ్రమకు గుర్తింపేదీ..?

అవనిలో సగం, ఆకాశంలో సగం అని సమానత్వం గురించి గొప్పలు చెప్పుకోవడంలో అర్థంలేదని వాస్తవ పరిస్థితులు తేటతెల్లం చేస్తున్నాయి. ఇంకా గట్టిగా చెప్పాలంటే... ఉదయం లేచిన దగ్గరనుంచి రాత్రి పడుకోబోయే వరకూ విరామంలేకుండా రాట్నంలా తిరుగుతూ, ఇంటెడు పనులన్నీ చక్కబెట్టే భార్య శ్రమకు గుర్తింపేలేదు. అంతరిక్షానికి వెళ్లినా... పాలించే సత్తా వున్నా... వంటగది వారసత్వం మాత్రం నత్త నెత్తి మీది గూడులా తన వెన్నంటే వస్తోంది. భార్యాభర్తల మధ్య సహజమైన సమానత్వం అంటే... ఇంట్లో చేసే శ్రమకు కూడా విలువ కట్టాలి. అసలు ఈ శ్రమకు గుర్తింపేలేదు. 'పెట్టుబడిదారీ సమాజంలో పాలకుల భావాలే ప్రజల భావాలుగా చలామణీ అవుతాయి' అంటాడు లెనిన్. ఈ భావజాలం మనమే గుర్తించలేనంతగా మన జీవితాల్లో పాదుకొనిపోయింది. చాలామంది పురుషులు 'నా భార్యకు కావాల్సినంత స్వేచ్ఛ వుంది. నాతో సమానంగా చూస్తున్నాను' అనుకుంటాడు. సగటు భార్యలు కూడా 'నా మొగుడు చాలా మంచోడనే భ్రమలో బతుకుతుంటారు. నిజమైన సమానత్వం అంటే... ఆమె చేస్తున్న శ్రమ విలువను తనతో సమానంగా గుర్తించడం. కానీ, అదసలు పరిగణనలోకి తీసుకోవాల్సిన అంశంగానే కనబడదు చాలామంది పురుషులకు. ప్రేమ్‌చంద్ అన్నట్లుగా... 'సాంప్రదాయాల సంకెళ్లను ఛేదించకుండా స్త్రీజాతికి స్వేచ్ఛా సమానతలు లభించవు'.




ఎంత చిత్రమైన వాళ్లు..

రామాయణంలో రాముడికెంత ప్రాముఖ్యత వుందో సీతకీ అంతే ప్రాముఖ్యత వుంది. భాగవతంలో కృష్ణుడికెంత ప్రాధాన్యత వుందో సత్యభామకూ అంతే ప్రాధాన్యత వుంది. భారతంలో పాండవులకెంత ప్రాధాన్యత వుందో ద్రౌపదికీ అంతే ప్రాధాన్యత వుంది. అనాదిగా స్త్రీ ఆదిశక్తి అని చెప్పేవారు... నాటి ప్రాముఖ్యతను మసకబార్చి... మనుస్మృతి కవచాన్ని తొడిగి... ఆమెను వంటింటికి, పడక గదికి పరిమితం చేశారు. అవును-

"రసహీనమైన మగ ప్రపంచానికి కవిత్వాత్మకతనిస్తారు
చెట్టై కొమ్మల్ని విస్తరిస్తారు
ఆకులు రాలుతుంటే శిశిరాల్ని మోస్తారు
చివరకు ఎన్నో వొంటరితనాల్ని భరిస్తారు
యెంత చిత్రమైన వాళ్ళీ స్త్రీలు..." అంటారు మధురాంతకం నరేంద్ర 'మనోధర్మపరాగం' నవలలో. అవును... ఎంత అణచివేతనైనా తట్టుకుంటూ... ఎన్నో శిశిరాల్ని మోస్తుంటారు కుటుంబం కోసం.ఆడవాళ్ల జీవితాలు ఎంత గాలిపటాల్లా వున్నాయో... ఎంత అభద్రతతో నిండిపోయాయో కొడవటిగంటి 'ఆడజన్మ' నవలలో చెబుతాడు. 'బయట ప్రపంచంలో ఎన్నోగొప్పలు పోయేవాళ్లు- పెళ్లాల దగ్గర ఎంత సంకుచితంగా ప్రవర్తిస్తారో... ఎవరికివారు తమ లోపలికి తొంగిచూసుకుంటే, బయటివారికంటే వారికే ఎక్కువ తెలుస్తుంది. కుటుంబాలలోని స్త్రీలు ధైర్యం చేసి తమ మగవాళ్ల గురించిన అసలు వాస్తవాలు చెప్పినట్లయితే ఎవ్వరి పరువూ నిలవదీ ప్రపంచంలో' అంటూ మగవాళ్ల లోగుట్టును బట్టబయలు చేస్తాడు.

జీతం లేని నౌకరు..

నిజమే, సగటు మగవాడి జీవితంలో ఆమె జీతంలేని నౌకరు. తనది ఇరవైనాలుగ్గంటల నౌకరీ. క్షణం తీరిక వుండదు. దమ్మిడీ జీతం వుండదు. అంతేకాదు, జీవితం తన్నే తన్నులకు ఆమె మీద అక్కసు తీర్చుకొని తృప్తిపడతాం. పక్కవాడికి కూడా తెలియనంత జులుం ఆమె మీద సిగ్గూఎగ్గూ లేకుండా ప్రదర్శిస్తాం. నువ్వు ఆదిశక్తివంటూ, నీ జన్మ ధన్యమైందంటూనే... ఆమెను అణచివుంచడానికి సర్వశక్తులూ ఉపయోగిస్తాం. అడుగడుగునా ఆమెకు ఇన్ని అంకుశాలు ఎందుకంటే... మేమంతా మతానుశాసకులమే. ఆమె పట్ల అందరమూ కరుడుగట్టిన సామ్రాజ్యవాదులమే. సాధువుల్లా తన జీవితం ప్రశాంతంగా సాగిపోవాలనే ప్రతి మహిళా కోరుకుంటుంది. అసలీ ప్రపంచంలో తమకు మిత్రులెవరో, తమ శ్రేయస్సును కోరుకునేదెవరో తెలుసుకోలేరు. అందరు మగాళ్లూ ఆమె క్షేమాన్ని కోరినట్లే కనిపిస్తారు. స్త్రీ హృదయం అగాధం అని అంటాము గానీ, యదార్థమైన అగాధం మగాళ్ల అంతరంగాలు. మహిళలకు ఇన్ని అంకుశాలు, ఇన్ని కంచెలు, ఇన్ని సంకెళ్లు వేసినా... ఆమె గెలుపు సాధిస్తే... అప్పుడామెను ఆకాశానికెత్తడంలోనూ, ఆమె కీర్తిని పొగడ్తలతో ముంచెత్తడంలోనూ, ఆమెకు అసలైన అప్తులం మేమేనని రుజువు చేసుకునేందుకు ప్రయత్నించడంలో ప్రతి మగాడూ పోటీపడతాడు.

అసత్యపు పునాదిపై...

అందుకేనేమో...చరిత్రలో శతాబ్దాలుగా మహిళ మౌనంగానే వుండిపోయింది. ఒక అసత్యం పునాది మీదే పురుషాధిక్య సమాజం నిర్మించబడింది. పురుషుడు స్త్రీ శరీరంపైన, మనసుపైన దౌర్జన్యంగా తన ఆధిక్యతను, ఆధిపత్యాన్ని చేజిక్కించుకున్నాడు. మహిళ ఇంటికే పరిమితమని, వంటిల్లే తన ప్రపంచమనే భావనను బలవంతంగా కట్టబెట్టారు. అంతేకాదు... కావ్యాలు, ప్రబంధాలు, పురాణాల నుంచి నేటి సోషల్ మీడియా వరకూ మహిళల అందాన్ని అంగాంగ వర్ణన చేస్తూ... కావ్యనాయికలని, ఉత్తమ



కులసంజాతులని, అసూర్యంపశ్యలని ఆకాశానికెత్తారు. అందచందాల వర్ణనలతో ఆమె చుట్టూ ఒక వలయాన్ని నిర్మించారు. ఆ వలయం దాటిపోకుండా కట్టుబాట్ల గుదిబండను వేలాడగట్టారు. ఆమె మృదువుగా వుండాలని, సున్నితంగా ప్రవర్తించాలని, భర్తకు, కుటుంబానికి సేవ చేయడమే ఆమె జీవిత పరమార్థమని ఉపమానాలు చెప్పారు. మహిళ- ఎలావుండాలి.. తన నడక.. నడత ఎలావుండాలి, తన కట్టు బొట్టు... చివరకు ఏం తినాలో కూడా తరతరాలుగా పురుష సమాజమే నిర్ణయిస్తూవచ్చింది. వాళ్లు ఏ విధంగా అలంకరించుకుంటే అందంగా వుంటారో కూడా పురుష సమాజమే నిర్ణయిస్తోంది. బానిస సమాజంలో స్త్రీ బానిసలను సంతలో పెట్టి, వారి అందాలను వర్ణించి వేలం వేసేవారు. ఆ పరిస్థితే నేటి ఆధునిక సమాజంలోనూ కొనసాగుతోంది. స్త్రీ అందాన్ని కొలతల్లో బంధించి... ఆ కొలతల ఆధారంగా మార్కులు వేసి... అందగత్తె అంటూ ఒకరిని ప్రకటిస్తున్నారు. చిన్న పట్టణం నుంచి అంతర్జాతీయ వేదికల వరకూ ఈ అందాల పోటీ వెనుక పెద్ద మార్కెట్ నడుస్తోంది. వారి వాస్తవిక జీవితాన్ని వారిని జీవించనివ్వడంలేదు. వారి సృజనాత్మకతను ఏనాడూ లెక్కలోకి తీసుకోలేదు. వారి యిష్టాయిష్టాలను తెలుసుకోలేదు. మహిళలు యిలాగే వుండాలనే ఒక మనువాద ఊబిలోకి నెట్టారు. ఇవన్నీ తమ బాధ్యతలేనేమో అన్నట్లుగా మహిళల మస్తిష్కాలను ట్యూన్ చేశారు. 'స్త్రీకి ఆపాదించిన ఆకర్షణ, మృదుత్వం అనే భావాలను తుత్తునియలు చేయాలి' అంటాడు మావో.

హక్కుల కోసం పోరాటం..

ఆ ఊబి నుంచి బయటపడే ప్రయత్నం ఇప్పుడిప్పుడే జరుగుతోంది. ఈ బంధనాలు, కట్టుబాట్లను దాటే ధైర్యం ఇప్పుడిప్పుడే అలవడుతోంది. ఆంక్షల హద్దులను చెరిపేసి, తమ ఉనికిని, తమ వ్యక్తిత్వాన్ని, తమ స్థానాన్ని గుర్తించి- ఈ సమాజంలో తన హక్కులను, తన భాగస్వామ్యాన్ని ప్రశ్నించడం ప్రారంభించింది నేటి మహిళ. ఇది మహిళలు మాట్లాడటం ప్రారంభించిన శతాబ్దం. నిర్లక్ష్యం చేయకూడని వారుగా ఎదిగామని ఉద్ఘాటిస్తున్న నిశ్శబ్ద విప్లవం. 'దర్శనం, శ్రవణం/ రసన, సువాసన వెదజల్లడం/ అనుభవంతోపాటు/ విచక్షణాజ్ఞానం సైతం/ పుష్కలంగా వుంది మాకు' అని ఓ ఆధునిక కవయిత్రి ధైర్యంగా ప్రకటిస్తోంది.




మహిళా దినోత్సవం అంటే కచ్చితంగా నేడు జరుగుతున్నది కాదు. స్త్రీని వస్తువుగా మార్చినట్లుగానే... వారికోసం నిర్దేశించిన రోజును కూడా తమ వ్యాపారానికి లాభసాటైన ఈవెంట్‌గా మార్చుతున్నారు. వాస్తవానికి మహిళలు తమ హక్కులు, స్వేచ్ఛ కోసం చేసిన పోరాటాలను, భవిష్యత్ పోరాటాల కోసం వేసుకున్న ప్రణాళికలను మననం చేసుకోడానికి ఉద్దేశించినదీ దినం. అంతర్జాతీయ మహిళా దినోత్సవం మొదటి సోషలిస్టు విప్లవంలో భాగమైన విప్లవ క్రమాన్ని ప్రారంభించిన శ్రామిక మహిళలను సత్కరించుకునే రోజు.

కేవలం ఉత్పత్తి సరుకుగానేనా..?

వర్గ చైతన్యంలేని కార్మికులకు వర్గ చైతన్యం కల్పిస్తున్నాం. వయోజన విద్య పేరుతో నిరక్షరాస్యులకు చదువు చెబుతున్నాం. మహిళల విషయానికొచ్చేసరికి- 'హౌస్ వైఫ్' అనే అందమైన ట్యాగ్ తగిలించి, ఇంటికే పరిమితం చేస్తున్నాం. ఇంటి పని, పిల్లల పెంపకం బాధ్యత మహిళలదే అన్నట్లుగా చూస్తున్నారు. చివరకు ఎంతమంది పిల్లల్ని కనాలి, ఎలా పెంచాలి అనేది కూడా పురుషులే నిర్ణయిస్తారు. ఇంటి చాకిరీ ఒక్కటే కాదు- స్త్రీలు పనిచేసే ఏ రంగంలోనైనా ఆమె సంపాదనకు విలువలేదు. ఆమె సంపాదన ఎలా ఖర్చు చేయాలో నిర్ణయించేది కూడా పురుషులే. 'బూర్జువాకి తన భార్య కేవలం ఒక ఉత్పత్తి పరికరంలా కనిపిస్తుంద'ని చెబుతోంది కమ్యూనిస్టు మ్యానిఫెస్టో. కొద్దిమంది గడపదాటి బయటికొచ్చినా... వంటింటి భారం, పిల్లల బాధ్యత భుజాన తగిలించుకొని రావాల్సిందే. ఆరోగ్యం సహకరించకపోయినా అయ్యగారి సేవలో తరించాల్సిందే. 'టాబ్లెట్ వేసుకున్నావా?' అని అడగటానికి బదులు... 'ఇంకా కాఫీ పెట్టలేదా?' అనే పురుషపుంగవులు మన మధ్య చాలామందిమే వున్నాం. ఇది తరతరాల అణచివేత. ఈ అణచివేత నుంచి 'రేపటి మహిళ' విముక్తం కావాలి. మల్లెతీగకు పందిరిలా తాను నిలబడటానికి తోడుండాలి తప్ప... మర్రిచెట్టు కాకూడదు. శతాబ్దాలుగా స్త్రీలను బానిసలుగా మార్చి... ఇప్పటికీ సేవలు చేయించుకుంటున్న అపరాధభావం తొలగిపోవాలంటే, వారిని చైతన్యదీప్తులుగా వెలగనివ్వాలి. వారి ప్రతి అడుగులోనూ తోడవ్వాలి. 'గనిలో వనిలో కారా?నాలో' అని శ్రీశ్రీ అన్నట్లుగా అన్నింటా ఆమె నిలవాలి. మహిళ బతుకుని బీభత్సం చేస్తున్న మతోన్మాద ధూర్తత్వాన్నీ, మార్కెట్ కౌటిల్యాన్ని ఎదుర్కోడానికి పురుష సమాజం ఆలంబన కావాలి.

అదే సమయంలో- మహిళలు సైతం చైతన్యవంతులుగావాలి. వండి పెట్టడంలోనే తమ జీవిత సాఫల్యమని, కుటుంబమంతటికీ సేవలు చేయడానికే తాను పుట్టానని, ఇంతకంటే ఈ జీవితానికి కావాల్సిందేముందనుకొనే భావననుంచి బయటపడాలి. స్త్రీ-పురుషులు సమానులుగా వుండే వ్యవస్థ రావాలి. కుటుంబమైనా, సమాజమైనా ప్రగతిపథంలో నడవాలంటే స్త్రీ చోదక శక్తిగా మారాలి. 'ఆధునిక మహిళ చరిత్రను పునర్లిఖిస్తుంది' అన్న గురజాడ వారి ఆకాంక్షను మరింత ముందుకు తీసుకెళ్లాలి. మనుధర్మాలను మంటబెట్టి, మేము నేటి మహిళలం కాదు... రేపటి మహిళలం అని మరోచరిత్రను లిఖించాలి. 'రేపటి మహిళలు' అనేది ఈ ఏడాది అంతర్జాతీయ మహిళాదినోత్సవం థీమ్ మాత్రమే కాదు. ఈ తరం బాలికల నుంచి మహిళల వరకూ రేపటితరానికి వారధులు కావాలి. 'రేపటి మహిళలు'గా నిలవాలి. ఈ వికలాంగ ప్రపంచానికి ఊతకర్రలా మారాలి. ఆమె గొంతుకను నలుదిక్కులా ప్రకటించాలి. ఆమె పలుకుల ప్రతిధ్వని విశ్వానికి వినిపించాలి. అలాంటి నిజమైన సమానత్వాన్ని ఆకాంక్షించే భర్తలందరికీ 'అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు'.

చరిత్ర..

మహిళల మానసిక, సామాజిక, ఆరోగ్య శ్రేయస్సును లక్ష్యంగా ప్రతి ఏడాది ప్రపంచ వ్యాప్తంగా 'మార్చి 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవం' జరుపుకుంటారు. ఒక్కో ఏడాది ఒక్కో థీమ్‌తో నిర్వహిస్తుంటారు. ఈ ఏడాది (2023) థీమ్- 'రేపటి మహిళలు'. ఇది ప్రతి ఏటా ప్రపంచవ్యాప్తంగా మహిళల విజయాలను గౌరవించడానికి అంకితమైన రోజు.

మహిళా దినోత్సవానికి వందేళ్లు దాటిన గొప్ప చరిత్ర ఉంది. 1908లో తక్కువ పని గంటలు, మెరుగైన ప్యాకేజీ, ఓటు హక్కు కోసం న్యూయార్క్‌లో 15 వేల మంది మహిళలు భారీ ప్రదర్శన నిర్వహించారు. మహిళల డిమాండ్లతో అమెరికాలోని సోషలిస్టు పార్టీ 1909లో జాతీయ మహిళా దినోత్సవాన్ని ప్రకటించింది. 1910లో సోషలిస్ట్ ఇంటర్నేషనల్ కోపెన్ హాగన్ సమావేశంలో మహిళా దినోత్సవానికి అంతర్జాతీయ హోదా ఇచ్చారు. క్లారా జెట్కిన్ నాయకత్వంలో ప్రపంచవ్యాప్తంగా ఉద్యమించిన దీక్షాపథం ఇది. తొలిసారిగా మహిళా దినోత్సవాన్ని 1911లో ఆస్ట్రియా, డెన్మార్క్, జర్మనీ, స్విట్జర్లాండ్ దేశాల్లో నిర్వహించారు. 1913లో రష్యాలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం రోజును అధికారిక సెలవు రోజుగా ప్రకటించారు.

తొలి మహిళలు

కార్నేలియా సొరాబ్జీ భారత తొలి మహిళా అడ్వకేట్. ఆక్స్‌ఫర్డ్ యూనివర్శిటీలో న్యాయవిద్యను అభ్యసించిన మొదటి భారతీయ మహిళగా ఆమె గుర్తింపు పొందారు.

భారతీయ తొలి మహిళా ఇంజనీరు అయ్యలసోమయాజుల లలిత. 1943లో ఇంజనీరింగ్ పట్టా పొంది, 1944లో ఇంజనీరుగా బాధ్యతలు చేపట్టారు.

1962లో జన్మించిన కల్పనా చావ్లా అంతరిక్షంలోకి వెళ్లిన తొలి భారతీయ మహిళ.

జస్టిస్ ఫాతిమా బీవి 1989లో భారత తొలి సుప్రీంకోర్టు మహిళా న్యాయమూర్తిగా బాధ్యతలు చేపట్టారు.

అన్నా చాందీ 1959లో భారత తొలి మహిళా హైకోర్టు జడ్జిగా నియామకం అయ్యారు.

1908లో జన్మించిన ఇషా బసంత్ జోషి భారతీయ మొదటి మహిళా ఐఎఎస్ అధికారిణి. ఆమె పుస్తకాలు ఈషాజోషి పేరుతో ప్రచురించబడ్డాయి.

కిరణ్ బేడీ భారతదేశపు మొదటి మహిళా ఐపిఎస్ అధికారిణి. జులై 16, 1972న ఐపీఎస్‌గా కెరీర్ ప్రారంభించారు.

1831లో జన్మించిన సావిత్రీబాయి పూలే భారతదేశపు తొలి మహిళా ఉపాధ్యాయురాలు.

1882లో కోల్‌కతా విశ్వవిద్యాలయం నుంచి బిఎ గ్రాడ్యుయేట్ పొందిన మొదటి భారతీయ మహిళ చంద్రముఖి బసు.

మదర్ థెరిసాగా ప్రసిద్ధి చెందిన మేరీ థెరిసా బోజాక్షియు 1979లో నోబెల్ శాంతి బహుమతిని అందుకున్నారు.

**- రాజాబాబు కంచర్ల**

## సర్వేంద్రియానామ్ నయనం ప్రధానం

### కంటి వెలుగు కార్యక్రమాన్ని వినియోగించుకోగలరు



మధిర మార్చి 5 ప్రజాపాలన ప్రతినిధి: సోమవారం నుండి మహాదేవపురం, నిధానపురం గ్రామపంచాయతీ కార్యాలయాల నందు తెలంగాణ ప్రభుత్వ ప్రతిష్టాత్మక కంటివెలుగు కార్యక్రమం ప్రారంభించబడును. కావున గ్రామ పంచాయతీ ప్రజలు అందరూ కంటి వెలుగు కార్యక్రమాన్ని ఉపయోగించు కోవలసినదిగా కోరనైనది.

## గ్రామపంచాయతీ నిధుల మంజూరుపై హర్ష వ్యక్తం చేసిన సర్పంచ్ దంపతులు



మధిర మార్చి 5 ప్రజా పాలన ప్రతినిధి:గ్రామపంచాయతీల అభివృద్ధి కొరకు 10 లక్షలు విడుదల చేస్తూ జారీ అయిన జీవోపై సర్పంచ్ దంపతులు హర్షం వ్యక్తం చేశారు. నిధులు మంజూరు కోసం కృషిచేసిన మంత్రి పువ్వాడ అజయ్ కుమార్కు ,జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజుకి కృతజ్ఞతలు తెలిపిన నక్కలగరువు సర్పంచ్...మునగ వెంకట్రావమ్మవీరబాబు గ్రామపంచాయతీలు అభివృద్ధి కోసం ప్రతి పంచాయతీకి పది లక్షల రూపాయలు జీవో విడుదల కావడం వట్ల నక్కలగరుబు గ్రామ సర్పంచ్ మునగ వెంకట్రావమ్మవీరబాబు హర్షం వ్యక్తం చేశారు.

## గ్రామపంచాయతీ అభివృద్ధి కోసం నిధులు మంజూరు

### హర్షం వ్యక్తం చేసిన సర్పంచ్ దంపతులు



మధిర మార్చి 5 ప్రజా పాలన ప్రతినిధి: గ్రామపంచాయతీల అభివృద్ధి కొరకు 10 లక్షలు విడుదల చేస్తూ జారీ అయిన జీవోపై మాటూరు పేట సర్పంచ్ దంపతులు హర్షం వ్యక్తం చేశారు. నిధులు మంజూరు కోసం కృషిచేసిన మంత్రి పువ్వాడ అజయ్ కుమార్,కు జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజుకి కృతజ్ఞతలు తెలిపిన మాటూరుపేట సర్పంచ్...రావూరి శివనాగకుమారిరాము. గ్రామపంచాయతీలు అభివృద్ధి కోసం ప్రతి పంచాయతీకి పది లక్షల రూపాయలు జీవో విడుదల కావడం పట్ల మాటూరుపేట గ్రామ సర్పంచ్ రావూరి శివనాగకుమారిరాము హర్షం వ్యక్తం చేశారు.జనవరి 18న ఖమ్మంలో జరిగిన తొలి బిఆర్ఎస్ బహిరంగ సభలో ప్రతి గ్రామపంచాయతీకి పది లక్షలు ఇస్తామని హామీ ఇచ్చి నెరవేర్చడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.

## ఘనంగా కార్డినల్ గ్రేసియస్ పాఠశాల 39వ వార్షికోత్సవ వేడుకలు






మేడిపల్లి, మార్చి 5 (ప్రజాపాలన ప్రతినిధి) : రామంతాపూర్ రాంశంకర్ నగర్లోని కార్డినల్ గ్రేసియస్ ఉన్నత పాఠశాల 39 వ వార్షికోత్సవ వేడుకలు "తరంగ్" పేరు తో లింగారెడ్డి గార్డెన్స్ లో ఘనంగా నిర్వహించారు. ఈ వార్షికోత్సవ వేడుకల్లో ముఖ్య అతిథులుగా ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూవిద్యార్థులకు క్రమశిక్షణతో కూడిన విద్యతో పాటు మానవ విలువలను ఉపాధ్యాయులు బోధించాలని సూచించారు. చదువు విషయంలో ఉపాధ్యాయులు విద్యార్థులను మందలిస్తే అది వారి మంచి కోసం అని తల్లిదండ్రులు గమనించాలే కానీ ఉపాధ్యాలను నిలదీయటం మంచిది కాదన్నారు. అనంతరం పాఠశాల చైర్మన్ సాదుల మధుసూదన్ మాట్లాడుతూ జాతీయ విద్యా విధానం ప్రమాణాలను పాటిస్తూ విద్యార్థులకు వివిధ నైపుణ్యాలను కోడింగ్, ఆర్టిఫిషల్ ఇంటలిజెన్స్ స్టీమ్, యోగ, డాన్స్ ఆర్ట్ మరియు క్రాఫ్ట్, మానవతా విలువలను మొదలగు విషయాలను పాఠశాల కర్రిక్యులంలో భాగంగా భోదిస్తున్నామన్నారు. విద్యార్థిని, విద్యార్థులు చేసిన అద్భుతమైన నృత్యరూపకాలు భారత దేశ సంస్కృతి సంప్రదాయాలను, దేశ భక్తి , సామజిక బాధ్యతలు, జిహెచ్ఎంసి సిబ్బంది సేవలు మొదలగు ప్రదర్శనలు అందర్నీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల అడ్మిన్ డైరెక్టర్ ధనలక్ష్మి అకాడమిక్ డైరెక్టర్ సవిత సాయి, ప్రిన్సిపాల్ జ్యోత్స్నా, స్థానిక స్కూల్స్ కరెస్పాండెంట్స్, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# మానిటరింగ్ కమిటీ

(మొదటి పేజీ తరువాయి)

ఒప్పందాలను కుదుర్చుకున్నామని, ఈ రంగంలోనే 1,90,268 మందికి ఉపాధి, ఉద్యోగావకాశాలు లభించనున్నాయని తెలిపారు. ఐటి రంగంలో 56 ఒప్పందాలను రూ.25,587 కోట్లకు కుదుర్చుకున్నామని, 1,04,442 మందికి ఉపాధి అవకాశాలు దక్కుతాయని, టూరిజంలో 117 ఎంఒయులు ద్వారా రూ.22,096 కోట్లతో 30,787 మందికి ఉద్యోగాలు వస్తాయని వెల్లడించారు. రెన్యువబుల్ ఎనర్జీ రంగంలో గణనీయంగా పెట్టుబడులు రానున్నాయన్నారు. రెండో రోజు 1.17 లక్షల కోట్లతో 260 ఒప్పందాలు చేసుకున్నామని, తద్వారా 30,787 మందికి ఉద్యోగాలు వస్తాయని వెల్లడించారు.

**రూ.3,841 కోట్ల విలువైన 14 యూనిట్లు ప్రారంభం**

రెండో రోజు సదస్సులో రూ.3,841 కోట్ల విలువైన 14 పారిశ్రామిక యూనిట్లను సమ్మిట్ వేదికపై పారిశ్రామిక ప్రతినిధుల సమక్షంలో వర్చువల్‌గా ముఖ్యమంత్రి ప్రారంభించారు. వీటివల్ల 9,108 మందికి ఉద్యోగాలు వస్తాయన్నారు. శ్రీసిటీలోగల కింబర్లే క్లార్క్, బ్లూస్టార్, క్లైమాటెక్, విశాఖపట్నం జిల్లాలోని లారస్ ల్యాబ్, హేవెల్స్ ఇండియా, శారదా మెటల్స్, అల్లోయిస్ కంపెనీలు ఈ యూనిట్లలో పెట్టుబడులు పెట్టాయని తెలిపారు.

**ఎపికి నిరంతరం కేంద్రం మద్దతు : కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, శర్బానంద్ సోనోవాల్**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వం అన్ని విధాలా ఆర్థిక సాయం అందిస్తోందని, ప్రాజెక్టులు మంజూరు చేస్తోందని కేంద్ర ఓడరేవులు, షిప్పింగ్, జలమార్గాలు, ఆయుష్ శాఖ మంత్రి శర్బానంద్ సోనోవాల్, కేంద్ర సాంస్కృతిక, పర్యాటక శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి తెలిపారు. గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్ రెండో రోజు కార్యక్రమంలో సోనోవాల్ మాట్లాడుతూ ఎపిలో ఐదు ఫిషింగ్ హార్బర్లకు రూ.1500 కోట్లు మంజూరు చేశామన్నారు. జి.కిషన్ రెడ్డి మాట్లాడుతూ సముద్ర ఉత్పత్తులు, రవాణాలో ఎపి పోటీ పడుతోందని తెలిపారు. రాష్ట్రంలో 72 ప్రపంచ స్థాయి రైల్వే స్టేషన్లను నిర్మిస్తామని, రాష్ట్రం గుండా మూడు పారిశ్రామిక కారిడార్లు వెళు_న్నాయని, దేశంలో ఏ రాష్ట్రంలోనూ ఈ సౌకర్యం లేదని పేర్కొన్నారు. ఎపి స్మార్ట్ సిటీ కింద విశాఖకు రూ.3 వేల కోట్లు ఇచ్చామన్నారు. రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్‌నాథ్ మాట్లాడుతూ ప్రపంచంలో ఏ దేశానికైనా మౌలిక వసతులు అందించే సత్తా ఎపికి ఉందని పేర్కొన్నారు. దేశ ఆర్థిక శక్తికి గ్రోత్ ఇంజిన్‌లా పని చేసేందుకు అనేక అవకాశాలు ఈ సమ్మిట్‌తో రానున్నాయన్నారు. ఎంఎస్ఎంఇలను ప్రభుత్వం ప్రోత్సహిస్తోందని తెలిపారు. ఎపి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కెఎస్.జవహర్‌రెడ్డి మాట్లాడుతూ 21 రోజుల్లో అన్ని పరిశ్రమల అనుమతులూ ఇవ్వనున్నామని, 24 ప్రభుత్వ శాఖలకు చెందిన 96 సేవలను ఒకేచోట చేర్చే సింగిల్ విండోను ప్రభుత్వం అమలు చేస్తోందని తెలిపారు.

## బహుజనులకే మా ఓటు..

# పార్స్ నినాదం

(మొదటి పేజీ తరువాయి)



ఆంధ్ర రాష్ట్రంలో మూడు రాజధానులు కాదు.. మూడు రాష్ట్రాలు కావాలని పూలే అంబేద్కర్ రాజ్యాధికారి సమితి డిమాండ్ చేస్తున్నట్లు పేర్కొన్నారు. అనంతరం పార్స్ నేషనల్ అడ్వైజరీ బోర్డు చైర్మన్ అర్జున్ రావు మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్నటువంటి కుల సంఘాలన్నిటిని కలుపుకొని ముందుకు వెళ్లాలని అంబేద్కర్ వాదులకు సూచించారు. ఈ సందర్భంగా ఈనెల 26వ తేదీన విజయవాడలోని కృష్ణా నది ఒడ్డున నిర్వహించే సమావేశానికి ప్రతి ఒక్కరు తరలివచ్చి పూలే అంబేద్కర్ రాజ్యాధికారి సమితినీ బలోపేతం చేయాలని కోరారు. అనంతరం కార్యక్రమం ముఖ్య అతిథి బీసీ నాయకులు తుమ్మిడి ప్రేమ్ కుమార్ మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు అయినా మన దౌర్భాగ్యం వలన ఒక్క బిసి కూడా ముఖ్యమంత్రి కాలేదనీ అన్నారు. ఇప్పుడు రాష్ట్రాన్ని పరిపాలిస్తుంది పదకుండవ రెడ్డి అని తెలిపారు. ఇకమీదట బహుజనుల కే నా ఓటు.. అని ప్రతి ఇంటి ముందు వ్రాసుకోవాలి అనే నినాదం ప్రజల్లోకి తీసుకెళ్లగలిగితే గొప్ప విజయం సాధించ వచ్చు అని ఆశాభావం వ్యక్తం చేశారు. స్టీల్ ప్లాంట్ ఉద్యోగి ఠాగూర్ రచించిన అమరజీవి అంబేద్కర్ పుస్తకాన్ని కార్యక్రమం చివరిలో విడుదల చేశారు. అనంతరం ముఖ్య అతిథులను ఘనంగా సత్కరించారు.

## చంద్రబాబుకు మంత్రి బొత్స సవాల్

(మొదటి పేజీ తరువాయి)

ఊరికే గొప్పలు చెప్పుకోవడం కాదని, తమలా చేసి చూపించాలని అన్నారు. విశాఖలో చాలా క్రమశిక్షణతో గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్ ను సీఎం జగన్ నిర్వహించారని ఆయన చెప్పారు. దేశంలో ఉన్న ప్రముఖ పారిశ్రామికవేత్తలు హాజరయ్యారని, హుందాగా ఎంవోయూలు చేసుకున్నారని తెలిపారు. తన అధ్యక్షతనే కమిటీ వేసి, నిరంతరం పర్యవేక్షిస్తానని సీఎం చెప్పారని తెలిపారు. కేవలం ఒప్పందాలు ముఖ్యం కాదని, వాటి గ్రౌండింగ్ కూడా ముఖ్యమనేది జగన్ ఆలోచన అని బొత్స సత్యనారాయణ అన్నారు.

## ఆటో నుంచి జారిపడ్డ కరెన్సీ నోట్లు.. పిలిచినా పట్టించుకోని డ్రైవర్..

శ్రీకాకుళం జిల్లా నరసన్నపేట మండలం మడపాం టోల్‌ప్లాజా వద్ద కరెన్సీ నోట్లు కలకలం రేపాయి. శ్రీకాకుళం టు నరసన్నపేట రోడ్‌లో టోల్‌ప్లాజా వద్ద రోడ్డుపై ఆటో నుంచి రెండుసార్లు కరెన్సీ నోట్లు పడిపోయాయి. అన్నీ రూ. 500 నోట్లే ఉన్నాయి. టోల్ ప్లాజా చివరి బూత్ వద్ద ఒకసారి, దానికి వంద మీటర్ల దూరంలో మరోసారి కిందపడిపోయాయి కరెన్సీ నోట్లు. అయితే, నోట్లు పడిపోయిన విషయాన్ని గుర్తించిన టోల్ ప్లాజా సిబ్బంది.. ఆటో వెంట పరుగులు తీసి పిలిచినా పట్టించుకోకుండా వెళ్లిపోయాడు డ్రైవర్. రోడ్డు పై పడిన సుమారు రూ.88 వేలను కలెక్ట్ చేసి నరసన్నపేట పోలీసులకు అప్పజెప్పారు టోల్ ప్లాజా సిబ్బంది. అయితే, కావాలనే నోట్లను వెదజల్లారా లేదా పొరపాటున ఆటో నుండి జారీ పడ్డాయా అనేది మిస్టరీగా మారింది. అయితే.. పట్టభద్రులు, స్థానిక సంస్థల కోటాకి ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో ఓటర్లకు పంచే డబ్బులు గానూ అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. డబ్బు ఎవరిది? ఎక్కడికి తీసుకెళ్తున్నారు? అని అన్ని కోణాల్లోనూ దర్యాప్తు చేస్తున్నారు పోలీసులు.

## పాక్‌లో హిజ్బుల్ టెర్రరిస్ట్ హతం..

### కశ్మీర్‌లో అతని ఆస్తులను జప్తుచేసిన ఎన్ఐఏ

శ్రీనగర్: జమ్ముకశ్మీర్‌లోని కుప్వారాకు చెందిన హిజ్బుల్ ముజాహిద్దీన్ ఉగ్రవాది బషీర్ అహ్మద్ పీర్ రెండు వారాల క్రితం పాకిస్థాన్‌లో హతమయ్యాడు. దీంతో కుప్వారాలోని అతని ఆస్తులను జాతీయ దర్యాప్తు సంస్థ ఎన్ఐఏ జప్తు చేసింది. భారత్ మోస్ట్‌వాంటెడ్ జాబితాలో ఉన్న టెర్రరిస్టు బషీర్ అలియాస్ ఇంతియాజ్ ఆలమ్‌ను పాకిస్థాన్‌లోని రావల్పిండిలో ) గుర్తుతెలియని వ్యక్తి గత నెల 20న కాల్చి చంపాడు. ఈ నేపథ్యంలో ఉగ్రవాద వ్యతిరేక నిరోధక చట్టం ఉపా కింద అతడి ఆస్తులను ఎన్ఐఏ స్వాధీనం చేసుకున్నది.జమ్ముకశ్మీర్‌లోకి ఉగ్రవాదుల తరలింపు, చొరబాటుకు సహకారం అందించడంలో కీలక పాత్ర పోషించిన పీర్‌ను గతేడాది అక్టోబరులో ఉగ్రవాదుల జాబితాలో చేర్చింది. పాకిస్థాన్‌లోని హిజ్బుల్ ముజాయిద్దీన్ చీఫ్‌గా పీర్ వ్యవహరిస్తున్నాడు. కశ్మీర్ లోయలో రిక్రూట్‌మెంట్లు, ఉగ్రవాదుల చొరబాట్లు, ఆయుధాలు, పేలుడు పదార్థాల చేరవేతలో కీలకంగా వ్యవహరించాడు. ఈ నేపథ్యంలో బషీర్‌కు సంబంధించిన ఆస్తులను ఎన్ఐఏ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. దీనికి రెండు రోజుల ముందు 1999 కాందహార్ హైజాక్ సమయంలో విడుదలైన ఉగ్రవాది ముస్తాఖ్ అహ్మద్ జర్గార్ అలియాస్ లాత్రమ్ ఆస్తులను జప్తు చేసింది.


స్నేహ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ సొసైటి లిమిటెడ్

గత 20 సం॥లు గా సమాజ మార్పుకోసం కంపెనీకి వచ్చే లాభాలను పేదప్రజల కనీస అవసరాల కోసం ఖర్చు చేస్తూ సోషల్ ఇంజనీరింగ్ చేస్తున్నాం.

SCHEDULE OF INTEREST RATES ON FIXED & R.D. ACCOUNTS

| Term | General | Senior Citizens |
| --- | --- | --- |
| 180 Days - 1 Year | 7% | 7.5% |
| 1 Year - 2 Years | 8% | 8.5% |
| 2 Years - 3 Years | 9% | 9.5% |
| 3 Years - 5 Years | 10% | 10.5% |
| Above 5 Years | 11% | 11.5% |
| Savings Bank A/c | 5% | 5% |
| Recurring Deposit | 6% | 6.5% |

J.B. RAJU, IIS, vrs
Ambassador
Dr. B.M. Vinod Kumar IFS Retd
Nerella Koteswara Rao DGM vrs BSNL
Dr. Guduri Seethamaha Lakshmi
M. Padma Sarma D.E. vrs BSNL
G. Kenny Bob
Dr. N. Venkateswarlu Principal Retd, Govt. Dental College
P.M. Raju. Chief Engineer, Retd
A. Punna Rao Chief Manager, Retd, Canara Bank
Arepally Rajendar DGM vrs, NTPC
S. Rama Krishna

Chairman : Dr. K. Siva Bhagya Rao, IRS vrs

CONTACT :
Hyderabad 76600 27682, 7842106355
Visakhapatnam 0891-2791205, 9246663046, 7660027696, 7660027664
Vijayawada 76600 27670, 900062111
Tirupathi 94400 77239
Bapatla 94403 20562
Ponnur 99089 91763
Cherukupalli 79958 56068
Karlapalem 76600 27676

H.No. 6-29/3/12, 3rd Floor, Daulat Plaza, Lakdikapul, Hyderabad - 500 004
E-mail : snehamacsltd@gmail.com

## సినిమాస్కోప్

## చినబాబు ఏంటయ్యా ఇది..!



అక్కినేని నట వారసుడు అక్కినేని అఖిల్ ప్రస్తుతం ఏజెంట్ సినిమాతో త్వరలో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాడు. 2021లో మోస్ట్ ఎలిజిబుల్ బ్యాచిలర్ సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చిన అఖిల్ రెండేళ్లు అవుతున్నా ఏజెంట్ ని పూర్తి చేయలేదు. ఎలాగోలా సమ్మర్ కి సినిమా రిలీజ్ ప్లాన్ చేస్తున్నారని తెలుస్తోంది. ఇదిలా ఉంటే అఖిల్ సినిమాల కన్నా క్రికెట్ మీద ఎక్కువ ఫోకస్ ఉందని తెలుస్తుంది. అఖిల్ క్రికెటర్ అవ్వాలని అనుకున్న విషయం తెలిసిందే. చిన్నప్పటి నుంచి క్రికెట్ మీద ఎంతో ఆసక్తి చూపించిన అఖిల్ అసలైతే క్రికెటర్ అవ్వాలని గట్టిగా ఫిక్స్ అయ్యాడు. కానీ నాగ్ నిర్ణయం మేరకు సినిమాలు చేస్తున్నాడు. సినిమా హీరోగా మారినా అఖిల్ తన పర్సనల్ ఇంట్రెస్ట్ లోపల అలానే ఉంది. అందుకే సీసీఎల్ టీం కి కెప్టెన్ గా అదరగొట్టేస్తున్నాడు. ప్రస్తుతం జరుగుతున్న సీసీఎల్ క్రికెట్ టోర్నమెంట్ కోసం అఖిల్ షూటింగ్ పక్కన పెట్టి మరీ క్రికెట్ ప్రాక్టీస్ చేసినట్టు తెలుస్తుంది. క్రికెట్ ని తీసుకున్నంత సీరియస్ గా అఖిల్ సినిమాలను తీసుకోవట్లేదని కొందరి మాట. అఖిల్ ఏజెంట్ తర్వాత సినిమా ఏంటన్నది ఇంకా క్లారిటీ రాలేదు. సినీ కెరీర్ మీద పెట్టాల్సిన ఫోకస్ తను వదిలేసిన క్రికెట్ మీద పెట్టడం అక్కినేని ఫ్యాన్స్ ని డిజప్పాయింట్ చేస్తుంది. ఇక అఖిల్ ఏజెంట్ సినిమా విషయానికి వస్తే ఆ సినిమా యాక్షన్ ప్యాక్డ్ ఎంటర్టైనర్ గా భారీ అంచనాలతో వస్తుంది. సినిమాను సురేందర్ రెడ్డి నెక్స్ట్ లెవెల్ లో తీస్తున్నారని తెలుస్తుంది. ఏజెంట్ సినిమాతో అఖిల్ మాస్ హీరోగా ప్రమోట్ అవ్వాలని చూస్తున్నాడు. ఏజెంట్ అందుకు తగిన ఫలితాన్ని అందుకుంటుందా లేదా అన్నది చూడాలి. సీసీఎల్ టోర్నమెంట్ లో అఖిల్ కెప్టెన్సీ మాత్రమే కాదు తన బ్యాటింగ్ తో సూపర్ అనిపిస్తున్నాడు. అఖిల్ బ్యాటింగ్ చూసి ఒక ప్రొఫెషనల్ క్రికెటర్ ఎలా ఆడుతాడో అలా ఆడుతున్నాడని అనిపిస్తుంది. అతనికి తోడు మ్యూజిక్ డైరెక్టర్ థమన్ కూడా అదరగొడుతున్నాడు. మరి అఖిల్ క్రికెట్ వదిలి సినిమాల మీద పూర్తి ఫోకస్ ఎప్పుడు పెడతాడు అన్నది చూడాలి.

## చరణ్ పై కియారా ఇంట్రెస్టింగ్ కామెంట్స్ వైరల్.!



మన టాలీవుడ్ లో ఉన్నటువంటి మోస్ట్ లవబుల్ ఆన్ స్క్రీన్ జంటల్లో మెగాపవర్ స్టార్ రామ్ చరణ్ మరియు కియారా అద్వానీల జంట కూడా ఒకటని చెప్పాలి. తమ మొదటి సినిమా తోనే ఫలితం తో సంబంధం లేకుండా ఆడియెన్స్ లో ఈ జంట పై మంచి క్రేజ్ ఏర్పడింది. అయితే ఈ కాంబో మరో సారి అందులోని మావెరిక్ దర్శకుడు శంకర్ లాంటి దర్శకుని సినిమాకి టై అప్ అవ్వడం మరింత ఆసక్తిగా మారింది. ఆల్రెడీ వీరు అయితే చాలా మేర షూటింగ్ చేయగా ఇప్పుడు లేటెస్ట్ గా చరణ్ పై కియారా పలు ఇంట్రస్టింగ్ కామెంట్స్ చేయడం వైరల్ గా మారింది. చరణ్ తో వినయ విధేయ రామ తో వర్క్ చేయడం చాలా ఆనందంగా ఉందని తనతో వర్క్ చేయడం ఎపుడూ బాగుంటుందని తెలిపింది. అంతే కాకుండా చరణ్ ఒక ఫైన్ యాక్టర్, సూపర్బ్ డాన్సర్ అని తెలిపింది. అలాగే ఆర్ఆర్ఆర్ లాంటి సక్సెస్ అందుకున్నప్పటికీ తాను అదే గ్రౌండెడ్ గా ఉంటాడని చరణ్ పై కియారా తెలిపింది. దీనితో ఈ కామెంట్స్ వైరల్ గా మారాయి.

## హీరోగా పుష్ప ఫ్రెండు



'పుష్ప' సినిమాలో స్క్రీన్ టైం పెర్ఫామెన్స్ పరంగా అల్లు అర్జున్ తర్వాత అంత హైలైట్ అయింది తన పక్కనే ఉండే ఫ్రెండుగా కేశవ పాత్రలో నటించిన జగదీష్ ప్రతాపే. అప్పటిదాకా జనాలకు ఈ కుర్రాడు ఎవరో కూడా తెలియదు. కరీంనగర్ నుంచి వచ్చినప్పటికీ.. 'పలాస' అనే ఉత్తరాంధ్ర నేపథ్యంలో సాగే సినిమాలో అద్భుతంగా నటించి ఆ యాసలో చక్కగా డైలాగులు పలికి తన ప్రతిభను చాటుకున్న జగదీష్.. 'పుష్ప' సినిమాతో వేరే లెవెల్కు వెళ్లిపోయాడు. చిత్తూరు యాసలో "ఏంది మచ్చా" అంటూ అతను పలికిన డైలాగులు అందరినీ ఆకట్టుకున్నాయి. సహజమైన నటనతో.. నిజంగా ఒక చిత్తూరు కుర్రాడిని చూస్తున్నట్లే సాగింది అతడి నటన. ఈ సినిమా తర్వాత జగదీష్ బిజీ అయిపోయాడు. పలు చిత్రాల్లో క్యారెక్టర్ రోల్స్ చేస్తున్నాడతను. ప్రస్తుతం 'పుష్ప-2' షూటింగ్కు కూడా హాజరవుతున్న జగదీష్.. అప్పుడే హీరో అయిపోవడం విశేషం. జగదీష్ ప్రధాన పాత్రలో ఒక సినిమా మొదలై పూర్తయిపోయింది కూడా. ఆ సినిమా పేరు.. సత్తిగాని రెండెకరాలు. చడీచప్పుడు లేకుండా షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ చిత్రం ఆహా ఓటీటీలో నేరుగా రిలీజ్ కాబోతోంది. ఇలాంటి సినిమాను థియేటర్లలో రిలీజ్ చేసి ప్రేక్షకులను రప్పించడం అంటే కష్టమైన వ్యవహారమే. ఓటీటీ టార్గెట్తోనే సినిమా తీసినట్లున్నారు. 'పుష్ప' సినిమాను నిర్మించిన మైత్రీ మూవీ మేకర్స్ వాళ్లే.. ఆహా భాగస్వామ్యంతో ఈ సినిమాను ప్రొడ్యూస్ చేయడం విశేషం. పరిమిత బడ్జెట్లో తెరకెక్కిన కాన్సెప్ట్ ఓరియెంటెడ్ ఫిలింలా కనిపిస్తున్న ఈ చిత్రాన్ని అభినవ్ రెడ్డి దండ అనే కొత్త దర్శకుడు రూపొందించాడు. ఆహాలో ఈ నెల 17న 'సత్తిగాని రెండెకరాలు' రిలీజ్ కాబోతోంది. టైటిల్తో ఆసక్తి రేపుతున్న ఈ చిత్రంలో జగదీష్ నుంచి స్పెషల్ రోలే ఆశించవచ్చు. మరి హీరోగా అతడి తొలి ప్రయత్నం ఎలాంటి ఫలితాన్నందిస్తుందో చూడాలి.

## శృతి హాసన్ తర్వాత సంయుక్త మీనన్.. అంతా పవన్ దయా



యూనివర్శిల్ స్టార్ కమల్ హాసన్ నట వారసురాలు శృతి హాసన్ హీరోయిన్ గా బాలీవుడ్ లో మొదటి సినిమా ను చేసిన విషయం తెల్సిందే. బాలీవుడ్ లో శృతి హాసన్ కు సక్సెస్ దక్కలేదు. కానీ పవన్ కళ్యాణ్ తో గబ్బర్ సింగ్ సినిమాను చేసి మొదటి విజయాన్ని సొంతం చేసుకున్న విషయం తెల్సిందే. గబ్బర్ సింగ్ తర్వాత ఇప్పటి వరకు శృతి హాసన్ కెరీర్ లో వెనక్కి తిరిగి చూసుకోకుండా దాదాపు దశాబ్ద కాలంగా హిందీ.. తెలుగు.. తమిళం సినిమాలు సిరీస్ లు ఇలా ఎంటర్ టైన్ చేస్తూనే ఉంది. ఇప్పుడు శృతి హాసన్ మాదిరిగానే పవన్ దయ వల్ల కెరీర్ లో సెటిల్ అయిన ముద్దుగుమ్మ సంయుక్త మీనన్. ఈ అమ్మడు పవన్ కళ్యాణ్ కు జోడీగా నటించలేదు.. కానీ ఆయన నటించిన భీమ్లా నాయక్ సినిమాలో కీలక పాత్రలో కనిపించింది. ఆ సినిమా తర్వాత సంయుక్తం మీనన్ చేసిన ప్రతి సినిమా కూడా మంచి విజయాన్ని సొంతం చేసుకుంటూ కెరీర్ లో ఎప్పుడు లేనంత బిజీగా ఈ అమ్మడు ఈ మధ్య కాలంలో దూసుకు పోతుంది. సంయుక్త మీనన్ బింబిసార మరియు సార్ సినిమాలతో బ్యాక్ టు బ్యాక్ సక్సెస్ లను సొంతం చేసుకుంది. హీరోయిన్ గా సంయుక్తం మీనన్ కు ప్రస్తుతం ఫుల్ డిమాండ్ ఉంది. ఇది అంతా కూడా కేవలం పవన్ కళ్యాణ్ సినిమా భీమ్లా నాయక్ లో నటించడం వల్లే అంటూ కొందరు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం మెగా హీరో సాయి ధరమ్ తేజ్ తో విరూపాక్ష సినిమాలో సంయుక్త మీనన్ నటిస్తున్న విషయం తెల్సిందే. అంతే కాకుండా మరో ఇద్దరు ముగ్గురు యంగ్ హీరోల సినిమాల్లో కూడా సంయుక్త మీనన్ హీరోయిన్ గా ఎంపిక అయ్యిందని సమాచారం అందుతోంది. మొత్తానికి టాలీవుడ్ లో అప్ కమింగ్ స్టార్ హీరోయిన్ గా సంయుక్త మీనన్ నిలువబోతుంది.

## సుకుమార్ గర్వించే శిష్యులు.. గేట్ రెడీ!




ఆర్య సినిమాతో మెగా ఫోన్ పట్టిన డైరెక్టర్ సుకుమార్ 'పుష్ప' చిత్రంతో జాతీయ స్థాయిలో క్రేజ్ తెచ్చుకున్నారు. మొదటి సినిమాతోనే అటు ఇండస్ట్రీని ఇటు ప్రేక్షకులను ఆకట్టుకున్నా ఈ లెక్కల మాస్టర్... దర్శకుడిగా నిర్మాతగా స్క్రీన్ ప్లే రైటర్గా తనకంటూ ఓ పేజీని లిఖించుకున్నాడు. సినిమా సినిమాకూ వైవిధ్యం చూపిస్తూ... ఇండస్ట్రీలో మిగతా డైరెక్టర్లతో పోలిస్తే సుకుమార్ అందరి కన్నా స్పెషల్ అని చెప్పొచ్చు. ఎందుకంటే సుకుమార్ దగ్గర పని చేసిన అసిస్టెంట్ డైరెక్టర్లు చాలామంది ఇప్పుడు పరిశ్రమలో డైరెక్టర్లుగా రాణిస్తున్నారు. ఈ లెక్కల మాస్టారు దగ్గర అసిస్టెంట్ డైరెక్టర్లుగా పని చేసిన చాలామంది ఇప్పుడు మెగాఫోన్ పడుతూ.. చాలా వరకు సక్సెస్ అవుతున్నారు. ప్రస్తుతం సుకుమార్ శిష్యుడితో సినిమా అంటే హీరోలు కూడా ముందు వెనుక ఆలోచించకుండా సరే అంటున్నారు. నిర్మాతలు కూడా ముందుకు వస్తున్నారు. ఉప్పెన సినిమాతో దర్శకుడిగా పరిచయమయ్యాడు బుచ్చిబాబు. ఈయన సుకుమార్ కు ప్రియ శిష్యుడు. గురువు గారి పేరు నిలబెడుతూ తొలి సినిమాతోనే రూ. 100 కోట్ల గ్రాస్ అందుకున్నాడు. ఆ సినిమా సక్సెస్తో ఏకంగా రామ్చరణ్తో ఆర్సీ 16 చేయబోతున్నాడు. ప్రస్తుతం స్క్రిప్ట్ వర్క్ జరుగుతోంది. ఈ చిత్రాన్ని మైత్రీ మూవీ మేకర్స్ దాదాపు రూ. 270కోట్లతో నిర్మించనుందని టాక్. నాని హీరోగా నూతన దర్శకుడు ఓదెల శ్రీకాంత్ తెరకెక్కిస్తున్న చిత్రం దసరా. ఈ డైరెక్టర్ కూడా సుక్కు స్కూల్ నుంచి వచ్చినవాడే. ఈ సినిమా రిలీజ్ కాకముందే ఇతడికి స్టార్ ప్రొడ్యూసర్ దిల్ రాజు నుంచి మంచి ఆఫర్ వచ్చినట్లు తెలుస్తోంది. ఇకపోతే దసరాలో కీర్తి సురేశ్ కథానాయిక. ఈ సినిమా పాన్ ఇండియా స్థాయిలో మార్చి 30 ప్రేక్షకుల ముందుకురానుంది. మరో యంగ్ హీరో సాయితేజ్ కథానాయకుడిగా... కార్తీక్ దండు దర్శకత్వంలో విరూపాక్ష చిత్రం సిద్ధమవుతున్న సంగతి తెలిసిందే. యాక్షన్ ఎంటర్టైనర్గా తెరకెక్కుతోన్న ఈ చిత్రంలో సంయుక్త మీనన్ హీరోయిన్. ఇక అప్పట్లో వచ్చిన కుమారి 21ఎఫ్ తో సుకుమార్ శిష్యుడు పల్నాటి సూర్య ప్రతాప్ పరిచయం అయ్యాడు. రాజ్ తరుణ్ హెబ్బ పటేల్ నటించిన ఈ చిత్రం సూపర్ హిట్ గా నిలిచింది. ఆ తర్వాత నిఖిల్ తో 18 పేజెస్ మూవీ తీశాడు సినిమా సూపర్ హిట్ గా నిలిచింది. రాజ్ తరుణ్ తో మరో శిష్యుడు జక్క హరి ప్రసాద్ ప్లే బ్యాక్ అనే సినిమా తీశాడు. ఈ సినిమా అంతగా ఆకట్టుకోలేదు

## దసరా అగ్రెసివ్ ప్రమోషన్స్ కంటిన్యూ..!




నాచురల్ స్టార్ నాని హీరోగా కీర్తి సురేష్ హీరోయిన్ గా నటించిన లేటెస్ట్ సాలిడ్ పాన్ ఇండియా సినిమా "దసరా" కోసం తెలిసిందే. దర్శకుడు శ్రీకాంత్ ఓదెల తెరకెక్కించిన ఈ సాలిడ్ నాటు యాక్షన్ డ్రామాపై అయితే చిత్ర యూనిట్ అంతా భారీ అంచనాలు పెట్టుకున్నారు. అందుకే ఈ సినిమా రిలీజ్ నాటికి ప్రమోషన్స్ ని భారీ ప్రమోషన్స్ ని ప్లాన్ చేశారు. ఆల్రెడీ పాన్ ఇండియా లెవెల్లో అనేక ప్రాంతాల్లో ఇంట్రెస్టింగ్ ప్రమోషన్స్ స్టార్ట్ చేయగా ఇప్పుడు తెలుగులో కూడా అగ్రెసివ్ ప్రమోషన్స్ ని మేకర్స్ స్టార్ట్ చేశారు. పలు టెలివిజన్ షోస్ లో కూడా కనిపించడం స్టార్ట్ చేశారు. దీనితో అయితే దసరా కి అదిరే ప్రమోషన్స్ ని స్టార్ట్ చేసారని చెప్పాలి. ఇక ఈ సినిమాకి అయితే సంతోష్ నారాయణన్ సంగీతం అందించగా ఎస్ ఎల్ వి సినిమాస్ వారు భారీ బడ్జెట్ తో ఈ సినిమాని నిర్మాణం వహించారు. అలాగే ఈ మార్చ్ 30 న పాన్ ఇండియా లెవెల్లో ఏఈ సినిమా రిలీజ్ కాబోతుంది.



Printed,Published & Owned by: Sajja Dhananjaya Sarath, Printed & published at Unyted Publications, From H.no: #50-61,-3, Rajendra Nagar, Seethampet, Visakhapatnam-16 ANDHRAPRADESH, India.
Editor: Sajja Dhananjaya Sarath. RNI:APTEL/2008/25531,Permitted for posting under concession rates of postage, Postal Registration No. VJ/189/2017-19,Email.editor.prajapalana@gmail.com